



# సూర్య

www.suryaa.com

18వ వసంతంలోకి...






గురువారం 31, అక్టోబర్ 2024 8 పేజీలు






రుద్రాభిషేకములు
సామూహిక
సత్యనారాయణ వ్రతాలు
చండీ హోమాలు

## వైరా పాత శివాలయంలో
# కార్తీకమాస విశేష పూజలు

వైరాసూర్యమేజర్ న్యూస్: శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజరాజేశ్వరి స్వామి దేవాలయం శ్రీ శృంగేరి జగద్గురు మహా సంస్థానం శ్రీ జ్ఞానానంద ఆశ్రమం పాత శివాలయం నందు కార్తీక మాస పూజలు సత్యనారాయణ వ్రతాలు చండీ హోమాలు రుద్రాభిషేకములు ఉంటాయని పాత శివాలయ అర్చకులు పేర్కొన్నారు శ్రీ స్వస్తి శ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సర కార్తీక శుద్ధ పాడ్యమి శనివారం ది.02.11.2024 తేదీ నుండి మార్గశిర శుద్ధ పౌర్ణమి సోమవారం ది.2.12.2024 తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపారాధన కార్తీక పురాణ ప్రవచనములు వైరా పట్టణం శాంతినగర్ శ్రీ శృంగేరి జగద్గురు మహా సంస్థానం శ్రీ జ్ఞానానందనాథ ఆశ్రమం శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజరాజేశ్వరి స్వామి వారి దేవాలయం పాత శివాలయం నందు నెలరోజుల పాటు విశేష అభిషేక అర్చన హోమ కార్యక్రమాలు ఉంటాయని శివాలయం ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వేదమూర్తులు శ్రీ కేతముక్కల సురేష్ కుమార్ శాస్త్రి అలంకార సామ్రాట్ ఇంగువ ఉమా శంకర్ శాస్త్రి కేతముక్కల అనిరుద్ శర్మ తెలిపారు.


2వ పేజీలో...



















# సింగరేణిలో ఉద్యోగాలంటు వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అవుతున్న పోస్టులను నమ్మకండి

### ఇల్లెందు ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి




**ఇల్లెందు సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా లో నూతనంగా ప్రారంభించనున్న పూసపల్లి ఓసి నందు అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇస్తున్నామంటూ వాట్సప్, సోషల్ మీడియా లో వస్తున్న వార్తలను నమ్మవద్దని ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక కంప్లైంట్ కాపీని ఇల్లందు సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణకు అందజేశారు. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా, వాట్సప్ లలో చెక్కెర్ కొడుతున్న పోస్ట్ నిరుద్యోగులను కలవర పెడుతున్నది. అయితే బి ఆర్ కె స్టాఫింగ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, సికింద్రాబాద్ అనే సంస్థ ద్వారా 850 ఖాళీలను భర్తీ చేస్తున్నామని వైరల్ అవుతున్న ఈ ఫేక్ న్యూస్ ను నిరుద్యోగులు నమ్మవద్దని అధికారులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా సంస్థలో ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి డబ్బులు లాగే దళారులను నమోవొద్దని, సింగరేణిలో పారదర్శకంగా నిర్వహించే ఉద్యోగాల ఖాళీలను మేనేజ్మెంట్ అధికారికంగా పేపర్ ప్రకటనల ద్వారా తెలియజేస్తుందని ఇదివరకే చెప్పారు. కాబట్టి నిరుద్యోగ యువతి, యువకులు తమకు ఏమైనా సమాచారం కావాలంటే నేరుగా దగ్గరలోని సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం పర్సనల్ విభాగంలో తెలుసుకోవచ్చు.

## త్రివేణిలో ఘనంగా ముందస్తు దిపావళి సంబరాలు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో ముందస్తుగా దీపావళి వేడుకలు విద్యార్థుల ఆనందోత్సహాలతో వెల్లివిరిసాయి. చెడుపై మంచి విజయమే సూచికగా ఈ వేడుకలు నిర్వహిస్తారని మంచిని ఆస్వాదిస్తు, చెడును త్యజించాలని, బాణా సంచా పేల్చేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డా. గొల్లపూడి జగదీష్ ఉద్బోదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సి.ఆర్.ఓ.కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై.వి.సురేష్ మరియు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్యఫాతిమా మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్



**పినపాక సూర్య (మేజర్ న్యూస్)–** దీపావళి పండుగ సందర్భంగా పినపాక మండలం గోపాలరావుపేట గ్రామంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కన్వీనర్ అచ్చ నవీన్ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు ఉత్కంఠంగా జరిగిన వాలీబాల్ పోటీలు విజయవంతంగా ముగిసాయి.. వాలీబాల్ పోటీ ముగింపు సందర్భంగా క్రీడాకారులకు శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ బొలిశెట్టి కృష్ణ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..ఫైనల్ లో చింతకుంట వర్సెస్ చిరుమళ్ల జట్టు పాల్గొనగా.. చివరి వరకు నరాలు తెగేలా ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచుల్లో చింతకుంట జట్టు విజయం సాధించింది..స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మొదటి విజేతగా నిలిచిన జట్టుకు 25 వేల నగదు పురస్కారంతో పాటు షీల్డ్ ను బహుకరించారు. పోటీలకు ముఖ్య అతిథిగా పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, పినపాక మండలం మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, పలువురు రాజకీయ నాయకులు, అధికారులు,క్రీడాభిమానులు పాతికేయ మిత్రులు పాల్గొన్నారు..అదేవిధంగా రన్నరప్ గా నిలిచిన జట్టుకు ద్వితీయ బహుమతిగా పదిహేను వేల రూపాయలను అందించారు.. అలానే తృతీయ బహుమతిగా నిలిచిన బయ్యారం జట్టుకు పదివేల రూపాయలను అచ్చా నవీన్ అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా గొడిశాల రామనాథం మాట్లాడుతూ గ్రామీణ యువతలో ఎంతో ఆట స్ఫూర్తి దాగుందని దానిని వెలికి తీసే ప్రయత్నంలో నవీన్ చేసిన కృషి ఈ ప్రాంత యువ క్రీడాకారులకు ఎంతో సహకారమని అని కొనియాడారు.

# వైరా పాత శివాలయంలో కార్తీకమాస విశేష పూజలు

మొదటి పేజీ తరువాయి

ది 2. 11 .24 శనివారం ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపారాధన ది 12 .11 24 కార్తీక శుద్ధ ఏకాదశి మంగళవారం ఉదయం 10 గంటల నుండి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు ది 15.11.24 శుక్రవారం కార్తీక పౌర్ణమి తెల్లవారుజామున నాలుగు గంటల నుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు సాయంత్రం ఐదు గంటల నుండి జ్వాలాతోరణం కార్తీక దీపోత్సవం 360 ఒత్తుల తో వెలిగించుట శ్రీ స్వామివారి అమ్మవార్ల విశేష అలంకరణ దర్శనములు ది 24 .11.24 నవమి ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు శ్రీ రుద్ర సహిత చండీ సప్తశతి హోమం ది 29.11.24 మాస శివరాత్రి ఉదయం తొమ్మిది గంటల నుండి మహాలింగార్చన 360 శివలింగాలకు రుద్రాభిషేకం సాయంత్రం 6 గంటలకు లక్ష బిల్వార్చన శివ పడిపూజ నీరాజన మహా మంత్రపుష్పం తీర్థ ప్రసాదములు ది 1.12 .24 అమావాస్య ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి కూష్మాండ గుమ్మడికాయ పూజ మహా మృత్యుంజయ హోమం ది 2 12 2024 మార్గశిర శుద్ధ పౌర్ణమి సోమవారం గౌరీ నక్షము ఉదయం ఏడు గంటలకు శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకం మహిళలచే సామూహిక కుంకుమార్చన నీరాజన మంత్రపుష్పం ఆకాశ దీపారాధన ఉద్వాసన ఉంటాయని కేతముక్కల సురేష్ కుమార్ శాస్త్రి తెలిపారు నెలరోజులు అన్నీ పూజలకు చండీ హోమం కు రూ 2500 లు కూష్మాండ పూజకు రూ 516లు నెలరోజులు గోత్రనామాలకు రూ 516లు వ్రతానికి రూ 1116 రూపాయలు నిర్ణయించామని ఇంగువ ఉమా శంకర శాస్త్రి తెలిపారు ప్రతిరోజు స్వయంపాకదానం తీసుకొని బదునని కావున భక్తులు పూజా కార్యక్రమాల్లో విశేషంగా పాల్గొని సహాయ సహకారాలు అందించి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని అనిరుద్ శర్మ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొని ఒకరు మృతి

### ఇరువురికి గాయాలు

**మధిర సూర్య మేజర్ న్యూస్ :** మధిర మండలంలోని దెందుకూరు గ్రామ శివారు వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగా, ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మధిర నుండి దెందుకూరు కు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న చల్ల చందు, బాజా గోపి, బాజాసాయి లో మోటార్ సైకిల్పు దెందుకూరు శివారు ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం మోటార్ సైకిల్ ను ఢీ కొట్టింది. ప్రమాదంలో భాజా సాయి (24) అక్కడికక్కడే మృతి చెందగా. మిగిలిన ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దోర్నాల రామకృష్ణ తక్షణమే సంఘటన స్థలానికి వెళ్లి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. తీవ్ర గాయాలైన చందును పరీక్షించిన వైద్యుడు మోదుగు వెంకటేశ్వర్లు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు.

## పోలీస్ స్టేషన్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీ ఎస్ పి





**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను డి.ఎస్.పి అబ్దుల్ రహమాన్ తనిఖీ చేసారు. స్టేషన్ లోని రికార్డ్స్ ను పరిశీలించి, కేసుల నమోదు వాటి స్థితి గతులను తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని ని తనిఖీ చేసి సిబ్బంది కవాతు నైపుణ్యాన్ని పరిశీలించారు.

## ప్రణాళికబద్ధంగా సమగ్ర కుటుంబ సర్వే చేయండి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రణాళికబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. వచ్చే నెల 6 నుండి మొదలయ్యే సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మండల సాటిస్టికల్ ఆఫీసర్స్, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లకు ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరించాలని అన్నారు. ప్రజల జీవనస్థితి, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ సర్వే చేపడుతుందన్నారు. దీని ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలను గుర్తించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ సర్వేలో ప్రజల నుండి తీసుకోవలసిన వివరాలు, ఇతర అంశాలపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు అవగాహన ఉండాలన్నారు. సర్వేలో భాగంగా ప్రతి బ్లాక్ లోని అన్ని కుటుంబాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ లో ప్రతి కుటుంబాన్ని క్రమ పద్ధతిలో జాబితా తయారు చేయాలన్నారు. ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్య, ఇంటి నెంబరు, ఇంటి యజమాని, పేరు, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్ తదితర వివరాలు ఫారంలో నమోదు చేయాలన్నారు. ఇంటి సర్వే పూర్తి అయిన వెంటనే వివరాలు నింపిన స్టిక్కర్ని ఇంటి గోడపై అతికించాలన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబ యజమాని వద్ద నుండి సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎన్యుమరేషన్ అయిన తర్వాత నింపిన షెడ్యూల్ ఫారం ను జాగ్రత్తగా భద్రపరచాలని, ఎన్యుమరేటర్ తనకు నిర్దేశించిన డేటా ఎంట్రీ కేంద్రానికి వెళ్లి ఆపరేటర్ తో డేటా ఎంట్రీని ని పూర్తి చేయించాలని అన్నారు. డేటా ఎంట్రీ సమయంలో ఎటువంటి పొరపాట్లు తావు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఎంటర్ చేసిన డేటాను ఎట్టి పరిస్థితుల్లో ఎవరితో పంచుకోకూడదని సిబ్బందికి ఆదేశించారు. సర్వే సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో చంద్రశేఖర్, సిపిఓ సంజీవరావు పాల్గొన్నారు.



# జెకె సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో వెలసిన 30 టపాసుల దుకాణాలు

కొనకముందే పెరిగిన ధరలతో పేలుతున్న టపాసులు.

దరలను చూసి భయపడుతున్న ప్రజలు.

కొనుగోలు చేసేందుకు ఉత్సాహంగా ముందుకు రాని ప్రజలు.



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న దీపావళి రానే వచ్చింది. స్థానిక జెకె సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లోటపాసుల దుకాణాలు 30 వెలిశాయి. ధరలను చూసిన ప్రజలు కొనకముందే టపాసులు పేలుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.దీంతో ఈసారి దీపావళి టపాసులు పేలవంగా పేలనున్నాయని తెలుస్తుంది. సింగరేణి హై స్కూల్ గ్రౌండ్లో టపాసుల దుకాణం పెట్టుకునేందుకు సింగరేణి యాజమాన్యానికి స్థలానికి 6000 కట్టారు. టపాసు దుకాణాల యజమానులు స్థానిక ఎంఆర్ఓకి, పోలీసువారికి ఆర్డీవోకు కలెక్టర్కు త్రూ ప్రాపర్ ఛానల్ ద్వారా అర్జీ పెట్టుకోవలసి ఉంటుందని, అనుమతి వచ్చిన తర్వాత కాంట్రాక్టర్ టపాసుల అన్ని దుకాణాలకు తనే అన్ని సమకూర్చి టపాసుల దుకాణలకు షెడ్డు లు వేసి ఇచ్చినందుకు 11వేల రూపాయలు తీసుకుంటాడని, నాలుగు రోజుల తర్వాత తన షెడ్డు తానే తీసుకుపోయే విధంగా ఒప్పందం కుదుర్చుకొని దుకాణదారులందరికీ షాపులు నిర్మించి ఇస్తాడు. టపాసు దుకాణం దారుల వ్యాపారానికి మొత్తం కలిపి మొత్తం 50 వేల రూపాయల ఖర్చు వస్తుందని వ్యాపారులు పేర్కొన్నారు.టపాసుల కొనుగోలుదారులకు బిల్లు వేసిస్తే అందులో సగం లేక ముప్పావు కడుతున్నారని దీంతో తమకు పెద్దగా ఏమీ మిగలడం లేదని దుకాణదారులు వాపోతున్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో లేక మండల కేంద్రంలో ప్రభుత్వం ద్వారా దుకాణాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే సబ్సిడీ ధరలకు ప్రజలకు అమ్మితేనే సామాన్య, పేద మధ్యతరగతి ప్రజలు టపాసులు కొనుగోలు చేసి దీపావళి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకునే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొనడం గమనార్హం.ఈ విషయాన్ని ప్రభుత్వ పాలకులు ప్రజాప్రతినిధులు ఆలోచించి వచ్చే సంవత్సరం నుండి అయినా ఈ విధంగా ఏర్పాటు చేస్తారని ఆశిద్దాం.

**దీపావళి ..**

వాల్మీకి మహర్షి రచించిన ప్రకారం లిలి లంకలో రాముడు రావణుని సంహరించి సీతను తోడుకొని సతీ సమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంగా లిలి ప్రజలు ఆనందంగా దీపాలు వెలిగించి దీపావళి పండగ చేసుకుంటారని ఒక నానుడి వెలుగులో ఉంది. అంతేకాకుండా వేద వ్యాస మహర్షి రచించిన వరాహ పురాణంలో మరొక కథ అదే లిలి"నరకాసుర సంహారం "లిలి ఈ కథ ప్రకారం కృష్ణుడు సత్యభామతో కలిసి నరకాసురునితో యుద్ధం చేస్తున్నప్పుడు కృష్ణుడు సొమ్మసిల్లి పడిపోయిన సందర్భంలో సత్యభామ ధైర్యంతో నరకాసురుని సంహరించిన సందర్భంగా మరుసటి రోజు ప్రజలందరూ కేరింతలు కొడుతూ సంతోషాల మధ్య తమ తమ ఇండ్ల ముందు దీపాలు వెలిగిస్తూ టపాసులు పిలుస్తూ దీపావళి పండుగ జరుపుకుంటారని పురాణంలో పేర్కొని ఉంది. ఏది ఏమైనా చెడుపై మంచి సాధించిన విజయంగా ప్రజలు భావించి ఆశయుజ బహుళ అమావాస్య నాడు దీపావళి పండుగను దేశం మొత్తం ప్రజలు తమ ఇండ్ల ముందు దీపాలు వెలిగించి టపాసులు వెలిగించి ఆనందోత్సవాల మధ్య కుటుంబ సభ్యులందరూ జరుపుకునే పండుగే దీపావళి పండుగ. ఈ దీపావళి పండుగ రోజున వ్యాపారస్తులు కుటుంబ సభ్యులు లక్ష్మీదేవిని పూజిస్తారని, ధనలక్ష్మి పూజ చేస్తే ధన ధాన్యాలు అష్టైశ్వర్యాలు చేకూర్తాయని బంగారం వెండి ఆభరణాలను పూజలో పెట్టి లక్ష్మీదేవిని ఘనంగా పూజిస్తారని అంతేకాకుండా కొందరు వ్యాపారస్తులు ఆయుధ పూజ నిర్వహిస్తారనితెలుస్తుంది. దీంతో ఆ ఇంట్లో ఆ వ్యాపారంలో శుభప్రదం జరుగుతుందని ప్రజల విశ్వాసంగా మనకు తెలుస్తుంది. టపాసులు పేల్చే సందర్భంలో పెద్దలు, చిన్నలు జాగ్రత్త వహించడం మర్చిపోకూడదని ఆశిద్దాం.

# దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.లి




**కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )-** జిల్లాలోని ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య దీపావళి పండుగను జరుపుకోవాలని ఈ పండగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకురావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆకాంక్షించారు. గురువారం దీపావళి పండగను పురస్కరించుకొని జిల్లా లోని ప్రజలకు కలెక్టర్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండగ అంటే దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా పండగను జరుపుతామని అలాగే దీపావళి రోజున లక్ష్మీ, సరస్వతీ పూజలు చేసి ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో ఉంటారన్నారు. బాణసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలన్నారు, ప్రజలు తమ తమ రంగాలలో మరింత ఉత్సాహంతో విజయాలు సాధించాలని, జిల్లా అభివృద్ధి కి తోడ్పడాలని కలెక్టర్ అన్నారు.

# దీపావళి శుభాకాంక్షలు..

హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)..** చీకటిని పారదోలుతూ చెడు మీద గెలిచిన మంచికి గుర్తుగా దీపావళి పండుగను అత్యంత వైభవంగా మండల ప్రజలు జరుపుకోవాలని హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకుడు మారగాని శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరుల తల్లి లక్ష్మీదేవి కృపాకటాక్షాలు మీ ఇంటిపై కురిసి మీ జీవితంలో ఎప్పుడు సుఖశాంతులు నిండి ఉండాలని సమృద్ధిగా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ దీపావళి పండగ శుభాకాంక్షలు తెలిపారు..

# ఘనంగా కొడెం అనంత రాములు వర్ధంతి

సిపిఎం పార్టీ నేతలు.

నిబద్ధతగల ప్రజల మనిషి కొడెం అనంత రాములు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసరావు.



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** సిపిఎం పార్టీ కార్యకర్తగా ప్రజల మనిషిగా నిబద్ధతగల నేతఅని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబీలు అన్నారు. బుధవారం అనంత రాముల తొమ్మిదవ వర్ధంతిని స్థానిక సుందరయ్య నగర్ లో మోహన్ సింగ్ అధ్యక్షతన జరిగిన సభలో నరసింహారావు అబ్దుల్ నబీ లు మాట్లాడుతూ ఇల్లందు,భద్రాచలం,ఖమ్మం పార్టీ కమిటీ లలో అకౌంటెంట్ గా కామేపల్లి మండల ఆర్గనైజర్ గా మూడు దశాబ్దాల కాలం సీపీఎం పార్టీ లో పేద, బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కొరకు ఎనలేని కృషి చేసిన మహనీయుడు కొడెం అనంత రాములు అని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబీ అన్నారు. ఈ సందర్భంగా అనంత రాములు నబిలు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంత రాములు ఉక్కుక్రమశిక్షణ తో కూడిన నిబద్ధత గల కార్యకర్తగా పనిచేశారని వారు అన్నారు.ఆలేటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ పని పట్ల అంకిత భావం తో పనిచేశారని ఆ విధంగా కృషి చేయాలని అలా పని చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ, జైబున్నిసా,అబ్బాస్, కోడెం బోస్,బోయిన రాజ శేఖర్, సోమ కృష్ణ, సోమ సుజాత, వజ్జ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాన్ని సందర్శించిన ఆర్డిఓ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానాన్ని బుధవారం కొత్తగూడెం ఆర్డీవో మధు సందర్శించారు. ఆయనకు ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ, సాయి శర్మలు స్వామివారి వస్త్రాలను కప్పి ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాదాలను ఇచ్చారు. ఆయన వెంట తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# పని ప్రదేశంలో మహిళా కార్మిక ఉద్యోగులకు రక్షణ కల్పించాలి ఐఎఫ్టియు




**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-** పని ప్రదేశంలో మహిళా కార్మికులకు ఉద్యోగాలకు రక్షణ కల్పించాలని లికలకత్తా ట్రైనీ డాక్టర్ అభయ కేసు సిబిఐ విచారణ చేసి సుప్రీంకోర్టుకు అప్పజెప్పి దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు కొత్తగూడెంలో షాపింగ్ కాంప్లెక్స్ వర్కర్స్ మరియు హాస్టల్ వర్కర్స్ తో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జిల్లా కోశాధికారి మోత్కూరు మల్లికార్జున రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ పని ప్రాంతాలలో పనిచేస్తున్న మహిళలకు రక్షణ లేదని ఎన్ని చట్టాలు ఉన్నా ఉపయోగం లేకుండా పోతుందని వారు అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళలే ప్రధాన పాత్రను ఆ మహిళలని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని వారు అభయ కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు.ఐఎఫ్ టీ యు నాయకులు వెంకటమ్మ,వినోద్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# ఆర్టీవో వెంకట పుల్లయ్యను సన్మానించిన మోరంపల్లి బంజర గ్రామస్తులు



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)** -భద్రాచలం ఆర్టీవో గా బాధ్యతలు చేపట్టిన వెంకట పుల్లయ్యను బుధవారం మోరంపల్లి బంజర్ గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో భద్రాచలం ఆర్టీవో పని చేసిన కాలంలో మోరంపల్లి బంజర పాఠశాలలో రోడ్డు భద్రతపై 400 మందికి డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించి ప్రజల హృదయాలలో శిరస్థాయిలో గుర్తుండేలా ఉండిపోయారని తెలిపారు. మరల భద్రాచలం ఆర్టీవో రావడం అభినందనీయం అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు వాహనాలు ఉండి డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లైసెన్సులు ఇప్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బత్తుల రామ కొండారెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొంద్రు వెంకటేశ్వర్లు గాదె నర్సిరెడ్డి, పండగ రాములు, బిజ్జం వెంకట్రామిరెడ్డి, మూల లక్ష్మిరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కిషన్ పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి కళ్యాణం







## కళ్యాణాన్ని తిలకించడానికి భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు

## కళ్యాణం అనంతరం భక్తులందరికీ భారీ అన్నదాన కార్యక్రమం

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** చంద్రుగొండ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో ధన త్రయోదశి, స్వామివారి జన్మదినాన్ని, పునస్కరించుకొని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారు 40 సంవత్సరాల క్రితం చాకలి వారు వారి వృత్తిరీత్యా బట్టలు ఉతికేందుకుగాను ఓ బండను సేకరిస్తుండగా కాకతీయుల కాలం నాటి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి విగ్రహం బండ కింద బయటపడింది. ఆనాటి నుంచి నేటి వరకు స్వామివారికి దేవాలయం నిర్మించి నిత్య కైంకర్యాలు నిర్వహిస్తున్నారు. గుడి నిర్మాణం చేపట్టి 40 సంవత్సరాలు పూర్తి కావడంతో మంగళవారం ఆలయ ప్రాంగణంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి దేవాలయ ప్రాంగణంలో కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి ఉపయోగించిన ఉత్సవ విగ్రహాలను చంద్రుగొండ గ్రామస్తులు కుక్కడపు నరసింహారావు, మంగుతాయార్, దంపతులు ఇత్తడితో చేయించి ఆలయానికి సమర్పించారు. ఆ ఉత్సవ మూర్తుల విగ్రహాలకే నేడు గ్రామస్తులు అందరి సమక్షంలో గ్రామ పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి, వేణు శర్మ, వెంకన్న శర్మ, కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలతో పాటు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక 18 వార్షికోత్సవ సంచిక ఆవిష్కరించిన ఎంపిడిఓ దేవ వర కుమార్



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)** మండల పరిషత్ కార్యాలయంలో సూర్య దినపత్రిక వార్షికోత్సవ సంచికలను ఎంపిడిఓ దేవ వర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజ సమస్యలపై ప్రత్యేక వార్తలు ప్రచురణ చేస్తున్నటువంటి యాజమాన్యానికి మండల,రిపోర్టర్ గొగ్గలి క్రిష్ణ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.సూర్య దినపత్రిక ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్** 0- రాష్ట్ర ప్రజలకు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ప్రజలందరూ శుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దీపావళి పండుగను పేద, ధనిక, పేద, వయస్సు తారతమ్యం లేకుండా జరుపుకునే విజయోత్సవ పండుగ దీపావళి అని, పేదలకు సాయం చేసి వారిని పండుగ సంతోషంలో భాగస్వామ్యం చేయాలనీ కోరారు. ప్రతి కుటుంబంలో నూతన వెలుగులు నిండాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యంతో జీవితం గడపాలని కూనంనేని ఆకాంక్షించారు.

# సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ సంచికను ప్రారంభించిన సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ రాజ్ కుమార్

**పినపాక సూర్య (మేజర్ న్యూస్)-** పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ నందు బుధవారం సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ సంచికను ఏడూళ్ళ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ రాజకుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను సూర్య దినపత్రిక ద్వారా నిత్యం ప్రభుత్వానికి తెలియజ్జేస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న సూర్య దినపత్రిక ఇకముందు ఎన్నో విజయాలను సాధించాలని అన్నారు.సూర్య దినపత్రిక జిల్లా యాజమాన్యానికి, మండల రిపోర్టర్ లక్ష్మీనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాత్రికేయులు బూర శంకర్,సనప



భరత్,బిల్లా నాగేంద్రబాబు,ఎగమాటి గంగాధర్ రెడ్డి,కట్ట శ్రీనివాసరావు,వాగబోయిన సాంబశివరావు,తోట గంగాధర్,నిమ్మ లింగారెడ్డి,గొడిశాల చంద్రం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 118కెజిల ఎండు గంజాయి పట్టివేతలి



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):-** రెండు ఆటో లలో అక్రమంగా తరలిస్తున్న 118 కేజీల ఎండు గంజాయిని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు... ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ఆదేశాల మేరకు ఖమ్మం డివిజన్ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల నేపథ్యంలో గంజాయి యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా అబ్కారీ అధికారి జానయ్య ఆధ్వర్యంలో జిల్లా టాస్క్ ఫోర్స్ టీం వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు ఆటోలలో తరలిస్తున్న 118 కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరం చంద్ తెలిపారు. ఎండు గంజాయి అక్రమ రవాణా సమాచారం మేరకు మంగళవారం కూనవరం రోడ్ ఆర్టీఏ ఆఫీసు దగ్గర వాహన తనిఖీలు జరుపుతుండగా అనుమానాస్పదంగా వస్తున్న రెండు ఆటోలను నిలువరించి తనిఖీ చేయగా వారి వద్ద 118 కేజీల ఎండు గంజాయి ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా, ఒక వ్యక్తి పారిపోయాడు. ఒరిస్సా రాష్ట్రం లోని కలిమెల అటవీ ప్రాంతం నందు గుర్తు తెలియని వ్యక్తి దగ్గర ఎండు గంజాయి కొనుగోలు చేసి భద్రాచలం మీదుగా హైదరాబాద్ తరలించి అక్కడ అధిక ధరలకు అమ్ముతామని పట్టుబడిన ముద్దాయిలు పేర్కొన్నారు. వారు తరలిస్తున్న ఎండు గంజాయిని రవాణాకు వాడిన ఆటోలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు స్వాధీనం చేసుకున్న ఎండు గంజాయి విలువ బహిరంగ మార్కెట్లో సుమారు 30 లక్షల వరకు ఉంటుందని అధికారి తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్.ఐ గౌతమ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హాబీబ్ పాషా, వెంకట నారాయణ, గురవయ్య, సుమంత్, శ్రావణి, రమేష్ పాల్గొన్నారు.

# రసాభాసగా రైతుల సమావేశం



## ఇరిగేషన్ సిబ్బందిపై రైతుల ఆగ్రహం

## రైతులను శాంతిపజేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

## మార్చినెలాఖరుకు మరమ్మత్తులు

## గేట్లు పాత ఇనప కొట్టు పాలు?

## రెండవ జోన్ కి మాత్రమే రబీకి సాగునీరు

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** చర్ల మండలం సత్యనారాయణపురం రైతు వేదికలో ఇరిగేషన్ శాఖ అధికారులు తాలిపేరు ప్రాజెక్టు ఆయకట్టు రైతులతో నిర్వహించిన సమావేశం రసాభాసగా జరిగింది. నీటిపారుదల శాఖ అధికారులపై రైతుల ఆరోపణలతో సమావేశం వాడిగా వేడిగా జరిగింది. తొలుత రైతు వేదికలో సమావేశం ప్రారంభం కాగా స్థలాభావం వల్ల కొందరు బయటనే నిలబడాల్సి వచ్చినందుకు రైతులు మండిపడ్డారు. రైతు వేదిక పక్కనే ఉన్న పశువుల ఆసుపత్రి ఆవరణలో నేలమీదనే కూర్చుని అక్కడే సమావేశం నిర్వహించమని కోరగా ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుతో పాటు అధికారులు కూడా నేల మీద కూర్చుని సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్ మాట్లాడుతూ తాలిపేరు ప్రాజెక్టుకు పెండింగ్ లో ఉన్న పెయింటింగ్ పనులు, ప్రధాన కాలువల మరమ్మత్తులు చేయించడానికి టెండర్ల ప్రక్రియ ఎన్నికల ముందుగానే పూర్తి చేసామని ఆ తర్వాత ఎన్నికల కోడ్ రావడం, వర్షాలు పడడం వల్ల పనులు చేయలేకపోయామన్నారు. మరమ్మత్తు పనులు 2025 మార్చి నెలాఖరున ప్రారంభిస్తామని ఈ కారణంగా రబీ సీజన్లో రెండవ జోన్ కు మాత్రమే సాగునీరు అందిస్తామని తెలిపారు. మూడు జోన్లలో ఉన్న రైతులందరూ తమకు ముఖ్యమేనని పరిస్థితిని రైతులందరూ అర్థం చేసుకోవాలని కోరారు. జోన్ లో వారీగా దామాషా పద్ధతిలో సాగునీరు విడుదల చేసే అంశంపై రైతులు ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రైతులను శాంతిపజేసి గత రెండేళ్లుగా ఒకటవ జోన్ కే సాగునీరు అందించారు కాబట్టి రాబోయే రబీ సీజన్లో రెండవ జోన్ కు సాగునీరు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. మరమ్మత్తులు పూర్తయితే ఆయకట్టు చివరి ఎకరం వరకు సాగునీరు అందుతుందని కాబట్టి రైతులందరూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

### ఇరిగేషన్ అధికారులపై రైతుల ఆరోపణలు

సత్యనారాయణపురం గ్రామంలో ఉన్న ప్రాజెక్టు డివిజన్ కార్యాలయాన్ని భద్రాచలం తరలించడం వల్ల ఆయకట్టు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్థానికంగా ఉండకుండా భద్రాచలం నుంచి వస్తున్నారని చర్ల మండల రైతులు ఆరోపించారు. తాలిపేరు కాలువలకు చెందిన భూములు కబ్జాకు గురైనా అధికారులు పట్టించుకోవడం లేదని, కాలువలకు సంబంధించిన గేట్లు దొంగలపాలై పాత ఇనుప సామాను దుకాణంలో దర్శమిచ్చాయని దుమ్ముగూడెం రైతులు ఆరోపించారు.తాలిపేరు ప్రాజెక్టుకు, కాలువలకు మరమ్మత్తులు చేసి చివరి ఎకరం వరకూ సాగునీరు అందించే దిశగా వచ్చే ఏడాది వేసవిలో పనులు చేపట్టి పూర్తి చేస్తే ఆయకట్టు రైతులందరూ రెండు పంటలు పండించి ఆర్థికంగా బలపడతారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ డిఈలు మధుసూదనరావు, తిరుపతి, జెఈ ఉపేందర్, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.



## శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**– ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏసీపి అనిశెట్టి రఘు**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఈరోజు తెల్లవారజామున జరిగిన లక్ష్మీ గణపతి హెూమం విశ్వేశ్వరునికి అభిషేకం అయ్యప్ప స్వామి వారి విశేష పూజా కార్యక్రమాల్లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. భక్తులకు దీక్షాదారులకు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మరియు ఏసీపి శ్రీ అనిశెట్టి రఘు ప్రారంభించారు. 4,000 మంది భక్తులు పాల్గొన్న అన్న ప్రసాదం కార్యక్రమంలో చింతలపాటి సత్యనారాయణ కోసం పూడి మధుసూదన్ రావు నాగళ్ళ శ్రీనివాసరావు శ్రీనివా సరావు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా విశేషమైన ఏర్పాట్లు కావించి స్వామి వారి అన్న ప్రసాదం భక్తులం దరూ ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులను డాక్టర్ మట్ట దయానంద్ విజయకు మార్ అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోసపాటి అమరలి ంగేశ్వర రావు ప్రధాన కార్యదర్శి బొంతు శ్రీనివా సరావు కోశాధికారి గుండు ఉమామహేశ్వర రావు, గౌరవాధ్యక్షులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, మాజీ అధ్యక్షులు వందనపు సత్యనా రాయణ, రావి నాగేశ్వరరావు, పోలిశెట్టి శివకుమార్, భీమిశెట్టి శ్రీనివాసరావు, గుడిమెట్ల సోమేశ్వర రావు, దురిసేటి అన్నప్రసాద కార్యక్రమంలో సేవలందించిన భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

---

## ఆర్టికల్ 341కి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకం

**– మంత్రి ఉత్తమ్‌కు మెయిల్ ద్వారా వినతి పత్రం, – మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతొట్టి కాంతయ్య**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
ఎస్సీ వర్గీకరణ అంశం రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కి వ్యతిరేకమని ఎస్సీ వర్గీకరణ చేయరాదని మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతొట్టి కాంతయ్య, జిల్లా అధ్యక్షులు ముల్లగిరి కాంతారావు, గిట్ల పరంజ్యోతిరావు లు బుధవారం నీటిపారుదల శాఖ మంత్రి, ఎస్సీ వర్గీకరణ మంత్రిత్వ ఉప సంఘం చైర్మన్ నల మాద ఉత్తమ కుమార్ రెడ్డికి మెయిల్ ద్వారా వినతి పత్రం అందజేశారు. మాలల జనాభా కంటే మాదిగల జనాభా అధికమని తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని అన్ని రకాల ఎస్సీ కులాలను శాస్త్రీయ బద్దంగా జనాభా లెక్కలు చేపట్టాలని వారు కోరారు. మాల కులస్తులకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి హైదరాబాదులోని బిఆర్ అంబేద్కర్ భవనాన్ని పునర్నిర్మాణం చేయాలి. హైదరాబాదులో మాల కులాల సంక్షేమ సేవా భవనం నిర్మాణం కోసం పది ఎకరాలు భూమిని, భవన నిర్మాణం కోసం రూ. 20 కోట్లు కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకంలో సన్షైడ్ లెవల్ వరకు నిర్మించుకున్న గృహాలకు అవకాశం కల్పించండి కలెక్టర్ సారూ

**– జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 30 :**
మండలంలోని పలు సమస్యలతో పాటు గృహలక్ష్మి పథకంలో గతంలో ఇంటి నిర్మాణంలో భాగంగా బేస్‌మెంట్ సన్షైడ్ లెవల్ వరకు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం ఆగిపోయిన అర్హులైన లబ్ధదారులకు కూడా ఈ దఫాలో అవకాశం కల్పించాలని ఎమ్మెల్సీ తాతా మధు సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని వారి కార్యాలయంలో ప్రత్యేకంగా కలసి వారికి వినతి పత్రం అందజేయడం జరిగింది దానికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తప్పకుండా ఆగి ఉన్న గృహ నిర్మాణాలు ఎవరైనా ఒకటేనని ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో అవకాశం కల్పిస్తానని ఎమ్మెల్సీ తాత మధు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కు జిల్లా కలెక్టర్ భరోసా నిచ్చారు ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ ఎక్స్‌ప్రెస్ ఢీకొని తండ్రి కూతురు మృతి

**– మధిర రైల్వే స్టేషన్ సమీపంలో దుర్ఘటన**

**మధిర సూర్య మేజర్ న్యూస్**
రైలు దిగి పట్టాలు దాటుతున్న క్రమంలో వేగంగా వచ్చిన నవజీవన్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టడంతో తండ్రి కూతురు అక్కడికక్కడే మృతి చెందిన ప్రమాద సంఘటన మధిరలో బుధవారం చోటుచేసుకుంది. రైల్వే జి ఆర్ పి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మధిర మండలం మల్లారం గ్రామానికి చెందిన కొంగర కేశవరావు (52) తన కూతురు ఇదే మండలం, ఖమ్మంపాడు గ్రామానికి చెందిన నూకారపు సరిత (28) తో కలిసి విజయవాడలో ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకొని తిరిగి మధిరకు చేరుకున్నారు. విజయవాడ నుండి ఇంటర్సిటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ లో మధిరకు వచ్చినట్లు తెలిసింది. వీరు ట్రైన్ దిగి మల్లారం వెళ్లేందుకుగాను రైల్వే ట్రాక్ ను దాటి వెళుతున్న క్రమంలో విజయవాడ నుండి అహ్మదాబాద్ వెళ్తున్న నవజీవన్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రీ కూతురు ఇరువురు అక్కడికక్కడే మృత్యువాత పడగా, మృతురాలు సరిత కుమారుడిగా ఉన్న పదేళ్ల బాబు పట్టాలు దాటి ప్రాణాలు దక్కించుకున్నట్లు ప్రమాద సంఘటనను చూసిన ప్రయాణికులు చెప్పినట్లు జి ఆర్ పి పోలీసులు తెలిపారు.

విషయాన్ని గుర్తించి తక్షణమే ప్రమాద సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలకు పంచనామ నిర్వహించి మధిర ప్రభుత్వ ఆసుపత్రికి శవ పంచనామ నిమిత్తం తరలించినట్లు జిఆర్పీ పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి భాస్కరరావు తెలిపారు. మృతులు స్థానికులుగా గుర్తించడంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం జరిగిందని జి ఆర్ పి ఎస్సై తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకొని వస్తూ ప్రమాదంలో తండ్రి కూతురు మృతి చెందడం తో అటు మల్లారం ఇటు ఖమ్మంపాడు గ్రామాల్లో నీ వారి కుటుంబాల్లో విషాదఛాయలు నెలకొన్నాయి..

## అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ

**– దాతల సహాయార్థంగా సుమారుగా 350 మంది అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం**



**కల్లూరు అక్టోబర్ 30 సూర్య న్యూస్:**
అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ తొమ్మిదవ తారీకు నుండి నవంబర్ 17వ తారీకు వరకు రోజుకు సుమారుగా 350 మంది అయ్యప్పలకు మదిర రోడ్లో గల నాగుబండి శ్రీనివాసరావు నూతన భవనంలో అన్నదాన కార్యక్రమం జరుగుతూ ఉన్నది ఈ కార్యక్రమంలో దాతలు సహాయ సహకారాలతో ఈ అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు కాటేపల్లి రజనీకాంత్ మీడియాతో అన్నారు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కదాతకు అయ్యప్పల తరఫున ప్రత్యేక శుభాభివందనాలు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అఖిల భారత ధర్మ ప్రచార సభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ కమిటీ సభ్యులు లంకా అప్పలనాయుడు ప్రముఖ పట్టణ వ్యాపారవేత్త మొటమరి వేణు ఆళ్ల వెంకటేశ్వర్లు సురేష్ భరత్ కిషోర్ రాంబాబు సాగర్ జల్లా శ్రీనివాసరావు మాధవరావు కిట్టు సంఘ సభ్యులు అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్ఎస్పి కాలంలోకి దూసుకెళ్లిన భారీ వాహనం



**– లారీ డ్రైవర్ సురక్షితం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
భారీ టేలర్ వాహనం ఎన్ఎస్పి కాలువలోకి దూసుకెళ్లిన ఘటన పెనుబల్లి మండలంలో బుధవారం చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం వియ్యం బంజర శివారులో ఎన్ఎస్పి కాలువ బ్రిడ్జి వద్ద 40 టన్నుల ఐరన్ లోడుతో గుజరాత్ కి వెళుతున్న గుజరాత్ రాష్ట్రానికి చెందిన 24 టైర్ల భారీ టేలర్ లారీ పొదుపుతప్పి ఎన్ఎస్పి కాలువలోకి దూసుకెళ్లింది. కాలువలో నీరు ప్రవహిస్తూ ఉండడంతో లారీ క్యాబిన్ మొత్తం మునిగిపోయింది. లారీ క్యాబేజీ నుండి డ్రైవర్ నాగిజ్జి సురక్షితంగా బయటపడ్డాడు. వర్షం కురు స్తుండడంతో కాలువ బ్రిడ్జి పై లారీని ఓవర్ టెక్ చేస్తుండగా తప్పించే క్రమంలో బ్రేకులు పడక అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్ళిందని డ్రైవర్ తెలిపాడు. ఈ ప్రమాదంలో బ్రిడ్జి సేఫ్టీ గోడలు కేబుల్ పైపులు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై వియ్యం బంజర పోలీసులు విచారణ చేపట్టారు.

## వాణి వివేకానంద విద్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**వైరాసూర్యమేజర్ న్యూస్::**
స్థానిక వాణి వివేకానంద విద్యాలయంలో గత పది సంవత్సరాలుగా పనిచేస్తున్న కే నాగరాజు ఇంగ్లీష్ షేక్ ఖాసిం గణితం ఎం నగేష్ ఫిజిక్స్ ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఉతమ ర్యాంకులు పొంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం వలన వారిని స్కూలు యాజమాన్యం ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ మన పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అవకాశాలు వస్తే మంచి స్థాయిలో ఉంటారని నిరూపించారని మాట్లాడటం జరిగింది అలాగే విద్యార్థినీ విద్యార్థులు మన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుందరి కోటేశ్వరరావు. ప్రిన్సిపాల్ వాణి. కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్ మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్‌లో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం, ఆర్థిక సాయం

**– ముఖ్య అతిథులుగా పసుమర్తి, లక్కినేని**

**– విద్యార్థులకు చెతస్కోపులు బహుకరించిన నవీన్‌లి**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 30 :** ఇటీవల ప్రకటించిన నీట్ లో ఉత్తమ ర్యాంకులు సాధించి ఎంబిబి ఎస్ లో సీట్లు సాధించిన శాంతి నగర్ కు చెందిన విద్యార్థులను , డీఎస్సీలో ఎస్ జి టి ఉద్యోగాలు సాధించిన విద్యార్థులనుఎమ్మార్పీఎస్ టౌన్ కమిటి, శాంతినగర్ పెద్దలు, కమ్యూనిటీ హాల్ పరిరక్షణ సమితి కమిటీ సభ్యులు, శాంతినగర్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్ నందు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా వచ్చిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్యసంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లాకా ంగ్రెస్ నాయకులుపసుమర్తి చందర్రావు మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు పాల్గొని సన్మానించడం జరిగింది. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ముందు ముందు శాంతినగర్ నిర్వహి ంచే అన్ని మంచి కార్యక్రమాలకు మావంతు సహకారం ఉంటుందని, విద్యార్థులు చక్కగా చదివి ,గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోని మాజీ ఎంపీటీసీ సభ్యులు ఖమ్మంపాటి పుల్లారావు, కొండూరు కిరణ్ కుమార్,శాంతినగర్ పెద్దలు ఖమ్మంపాటి బాబురావు, ఖమ్మంపాటి అప్పలస్వామి, యంగల వెంకటేశ్వర్లు, మాజీ వార్డు సభ్యులు వెంగళ పెంటయ్య, మాజీ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మోదుగు రమేష్, బొల్లె పోగు జాన్సన్, రావూరి యోహాను , నడ్డి వెంకటేశ్వర్లు, చెరుకుమల్లి శేఖర్, వేల్పుల వరదయ్య కమ్మపాటి బాలస్వామి, కొరకప్పు ప్రసాద్, మల్లాది ప్రసాద్, ఎమ్మార్పీఎస్ టౌన్ కమిటీఅధ్యక్షులు ఆదూరి కిరణ్, జిల్లా తిరుమ లరావు, కొత్తపల్లి వీరేంద్ర, మల్లాది బసవయ్య, కిన్నెర మల్లయ్య, సంగేపు యాకోబు ఖమ్మం పార్టీ స్వామిదాస్, మాతిపోగు రమేష్, తెల్ల పుట్ట రాంబాబు ఖమ్మం పాటి ప్రకాష్ కిన్నర యాకోబు కమ్యూనిటీ హాల్ పరిరక్షణసమితి అధ్యక్షులు ఖమ్మంపాటి అప్పారావు, కొత్తపల్లి ఏసు, కంచె పోగు, ఉపేంద్ర ఖమ్మంపాటి రమేష్,రావూరి సీతాంాములు, శాంతినగర్ మహిళలు తరితరులు పాల్గొన్నారు.

# ఎం.యల్.సిగా అలుగుబెల్లి ని మరోసారి గెలిపించుకుందాం

**– యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి పిలుపు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** ఖమ్మం–నల్గొండ – వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మె ల్సీ ఎన్నికల్లో మం ోమారు అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలి పిదాం అని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మ ం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి ఆధ్వర్యంలో మండల పరిధిలో బుధవారం క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా సాధారణ జీవితం, మాటల్లోను ప్రవ ర్తనలో నిబద్ధత, నిజాయితీ,ఉన్నత వ్యక్తిత్వం, ఐదున్నర సంవత్సరాలు శాసనమండలి సమయాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకున్న ప్రజాప్రతినిధి. ప్రభుత్వ ఉపాధ్యాయుల పక్షపాతిగా పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎన్నో సమస్యలపై తన గళం విప్పి పరిష్కారంకాని సమస్యలకు పోరాటమే శరణ్యమని నమ్మిన వ్యక్తి అలుగుబెల్లి నర్సిరెడ్డి అని వారిని మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు.వారి విజయాన్ని కాంక్షిస్తూ మధిర పట్టణం, మండలంలోని ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కాలేజీలు,మైనార్టీ బీసీ సోషల్ వెల్ఫేర్ గురుకుల స్కూల్స్,కాలేజ్ లలో మాస్ క్యాంపె యిన్ నిర్వహించి ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం నవంబర్ 06 చివరి తేదీ అయినందున తప్పక ఓటును నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మధిర మండల ప్రధాన కార్యదర్శి వీరయ్య, బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కోశాధికారి బి చెన్నయ్య, కార్యదర్శులు మల్ల రాజు, లాల్ అహ్మద్,డి భాస్కరరావు, కె రమేష్, వై చిన్ని, మహేంద్ర కుమార్, సంతోష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కేటాయింపుకు బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి......

**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**–రైస్ మిల్లులో తాళ్ పేరుతో ధాన్యంలో కోతలు పెట్టవద్దు**

**–రైస్ మిల్లర్ల ధాన్యం కేటాయింపుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం (సూర్య బ్యూరో):** జిల్లాలోని రైస్ మిల్లర్లకు వరి ధాన్యం కేటాయింపు చేసేందుకు బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చూపించడం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారంటీపై మిల్లర్లతో, బ్యాంక్ అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని అన్నారు. పౌర సరఫరాల కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా రైస్ మిల్లులకు బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయింపు చేయడం జరుగుతుందని ప్రభుత్వం పాలసీ నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎటువంటి బకాయిల చరిత్ర లేని మిల్లర్లు, మిల్లింగ్ సామర్థ్యంపై 10 శాతం బ్యాంకు గ్యారంటీ/ 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్, గతంలో బకాయిలు ఉండి సకాలంలో పెనాల్టీతో సహా చెల్లించిన మిల్లర్లు 20 శాతం బ్యాంకు గ్యారంటీ/25 శాతం సెక్యూరిటీ డిపాజిట్, వంద శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టీతో డిఫాల్ట్ ఉన్న మిల్లర్లు 25 శాతం బ్యాంకు గ్యారంటీ/ 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ చూపెట్టాల్సి ఉంటుందని అన్నారు.రైస్ మిల్లులకు ధాన్యం మొ త్తం కేటాయింపుల ప్రకారం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరిగా తీసుకోవ డం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం శుభ్రం చేయకుండా కొనుగోలు



చేయవద్దని ఆదేశాలు జారీ చేశామని, మిల్లుల వద్ద తాళ్ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు.రైస్ మిల్లుల వద్ద హామాలీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో అధికంగా ధాన్యం కొనుగోలు కూడా లేదని, మనపై అధికంగా ఒత్తిడి లేకపోయినా ఆశించిన స్థాయిలో పని చేయడం లేదని అన్నారు .ఖమ్మం, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి గోడౌన్ స్పేస్ ఉన్నందున, ముందుగా ఖమ్మం జిల్లా స్పేస్, ఎఫ్.సి.ఐ. అలాట్మె ంట్ జరిగేలా చూడాలని అన్నారు. మిల్లుల వద్ద ఉన్న గన్ని బ్యాగులు కొనుగోలు కేంద్రాలకు త్వరగా అందజేయాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలకు దగ్గర్లోని రైస్ మిల్లులకు ధాన్యం ట్యాగింగ్ చేయాలని, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఎప్పుడు, ఎంత వస్తుందో ప్రణాళిక తయారు చేసుకొని దాని ప్రకారం సన్నద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధికి కృషిచేయండి.. తాళ్ళపల్లి



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** నూతన కమిటిగా ఎన్ను కోబడిన సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆపార్టీ ఇంచార్జీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి.కృష్ణ అన్నారు.గత రెండ్రోజుల క్రితం చిన్నమునగాల గ్రామంలో నిర్వహించిన 9వ మండల మహాసభ ను విజయవంతం చేసిన సందర్భంగా మండలకార్యదర్శి చెరుకుమల్ల.క ుటుంబరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.తాళ్ళపల్లి మాట్లాడు తూ...పార్టీ అభివృద్ధికి కృషి చేసిన మహనీయులను మనమధ్య లేకపోయినా వారి ఆశయాలను సాధించుటకై పోరాటాలు చేయక తప్పదని పేర్కొన్నారు .మహాసభలో చేసిన తీర్మానంలో గోదావరి జలాల ను పాలేరులో కలపాలని,దుమ్ముగూడెం ప్రాజెక్టు తోరగ నిర్మించి సాగు జాలలు అందించాలని,రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని ,గ్రావ ాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని,రైతుకు పెట్టుబడి సహాయం 15వేలు అందించాలని,మహిళలకు ప్రకటించిన రూ1500 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని .వీరభద్ర0 "మహాప్రస్థానం"పేరుతో ఆనాడు 100 రోజులుగా పాదయాత్ర చేసిన సంఘటనను గుర్తు చేస్తు సమస్యల మీద ఉద్యవ ాలు నిర్మించేందుకు పార్టి గ్రమశాఖలు ప్రతిస్తంగా వుండాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడి సాధించిన వారు అసువులు బాసిన ప్రజల మనస్సులో స్థిరంగా నిలుస్తారని మహనీయుల పోరాడ ిన పటిమ గుర్తు చేస్తూ పేరుపేరునా స్మరించుకున్నారు.9వ మండలమహాసభకు అజరైన బొంతు.రాంబాబు, భూక్యా. వీరభద్రం,ఎ ారుపల్లి.ఝాన్సి విజయవంతానికి ఏర్పాట్లు చేసిన నాయకులకు, కార్య కర్తలకు, అధ్యక్షత వహించిన దొడ్డపినేని.కృష్ణార్జునరావు ఈ సంద ర్భంగా అభినందించారు.ఈ సమావేశంలో బోయినపల్లి. శ్రీనివాస రావు,చింతపల్లి.ప్రసాద్ ,తాత.పద్మ,మంధడపు .శ్రీను, అన్నా రపు. వెంకటేశ్వర్లు,చింతనిప్పు.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆగిన ఆటో డ్రైవర్ గుండె

**– అంతంత మాత్రమే ఉపాధి,–కుటుంబ పోషణ భారమై మనోవేదన**

**–గుండెపోటుతో కానరాని లోకాలకు...**



**బోనకల్, అక్టోబర్ 30 సూర్య (మేజర్ న్యూస్):** గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తూ, వచ్చే అంతంత మాత్రం ఆదాయంతో కుటుంబ పోషణ భారమై, తీవ్ర మనోవేదనకు లోనయ్యాడు. అయినా మరో పనికి వెళ్లలేక, నమ్ముకున్న ఆటోని నడుపుతూ జీవనం సాగిస్తు న్నాడు బోనకల్ మండలంలోని చిరునోముల గ్రామానికి చెందిన వేమ గురుమూర్తి (35). గుండెపోటుతో మరణించిన ఈ విషాద ఘటన మండలంలో చిరునోముల గ్రామానికి చెందిన వేమా గురుమూర్తిది. ఆటో డ్రైవర్లు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఆటో డ్రైవర్ వేమా గురుమూర్తి సుమారు 15 సంవత్స రాలుగా ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఖమ్మంలో సామాగ్రిని ఆటోల ోనుంచి దించుతుండగా గుండెపోటుతో ఒకసారిగా కుప్పకూలాడు. గమనిం చిన చుట్టుపక్కల వారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి దగ్గరలోని ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించే క్రమంలో మృతి చెందినట్లు తెలుస్తుంది.మృతుడు గురుమూర్తికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. గురుమూర్తి మృతదేహం వద్ద భార్య, అతని పిల్లలు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

**ప్రకటన**

**డాక్యుమెంట్స్ దొరికిన వారికి పారితోషికం ఇవ్వబడును.**

ఇందుమూలంగా తెలియచేయునది - గరిమెళ్ళ విజయకుమారి భర్త శ్రీనివాస చక్రవర్తి అను నేను ఈ నెల 24-10-2024 న ఖమ్మం నుండి కొణిజర్ల వరకు ఆటోలో ప్రయాణం చేసాను,నావద్ద ఉన్న బ్యాగ్‌ను ఆటోలో మరిచిపోయి బందువుల ఇంటికి వెళ్లిన తరువాత చూసుకున్నాను, నాపేరున రిజిస్ట్రేషన్ కాబడిన ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ ( పత్రాలు) 1855 / 12 మరియు,2663/09 మరియు 40 / 8 / నెంబర్ల గల డాక్యుమెంట్స్ కోసం నేటి వరకు వెతికినా దొరకలేదు.

డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికితే తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

**గరిమెళ్ళ విజయకుమారి**

**9989888569 - 8555917770**

## నవంబర్ 5న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరై అభిప్రాయాలు తెలపాలి ....

**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**–నవంబర్ 5న ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమీషన్ ప్రతినిధుల బృందంచే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణ**







**ఖమ్మం (సూర్య బ్యూరో)**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన, అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాల, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బిసి కమీషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 5న ఖమ్మం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం కానున్నదని, అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు హాజరై తమ అభిప్రాయాలను వ్రాతపూర్వకంగా నేరుగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో నవంబర్ 5న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమీషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బిసి వెల్ఫేర్ శాఖ కమీషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని, ఉమ్మడి ఖమ్మం (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాల కు సంబంధించి అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్ధనలను నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్ధనలు, సలహాలు, ఆక్షేపణలను కమీషన్ కు నివేదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పదవి విరమణ ఉద్యోగులను సన్మానించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్









**ఖమ్మం (సూర్య బ్యూరో)**

పనిచేసే ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, జిల్లాలో వివిధ శాఖలలో పనిచేసి, పదవీ విరమణ పొందుతున్న సిబ్బందిని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించారు. బోనకల్ మండలం కలకోట జెడ్పిఎస్ఎస్ లో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న డి. వెంకటేశ్వర్లు, ఫైర్ స్టేషన్ మధిర లో లీడింగ్ ఫైర్ మెన్ గా పనిచేస్తున్న బి. రాంబాబు, జీజేసి( గర్ల్స్), ఖమ్మం లో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేయుచున్న జి. వెంకట్ రెడ్డి, పిహెచ్సి తిరుమలాయపాలెం లో ఫార్మాసిస్ట్ గా పనిచేయుచున్న డి. హీరలాల్ లు ఈనెల పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వారికి కలెక్టర్, జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవి విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి కుటుంబంతో జీవనం సాగించాలని అభిలాషించారు. ప్రభుత్వం నుండి రావాల్సిన ప్రయోజనాలన్ని త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగ నిర్వహణలో వారు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వి. సుబ్బారావు, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 5న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరై అభిప్రాయాలు తెలపాలి ....

**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**–నవంబర్ 5న ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమీషన్ ప్రతినిధుల బృందంచే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహణ**

**ఖమ్మం (సూర్య బ్యూరో)**



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన, అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయపార్టీలు, సంఘాల, ప్రజల అభిప్రాయా లను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బిసి కమీషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 5న ఖమ్మం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం కానున్నదని, అభిప్రాయాలు తెలియజే యాలనుకునే వారు హాజరై తమ అభిప్రాయాలను వ్రాతపూర్వకంగా నేరుగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో నవంబర్ 5న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమీషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురే ఒదర్, బాలలక్ష్మి, బిసి వెల్ఫేర్ శాఖ కమీషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని, ఉమ్మడి ఖమ్మం (ఖమ్మ ం, భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాలకు సంబంధించి అభిప్రా యాలు తెలియజేయాలను కునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్ధనలను నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యా లను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొం టూ, సమర్పణలు, అభ్యర్ధనలు, సలహాలు, ఆక్షేపణలను కమీషన్ కు నివేదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి......




**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, –వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి**

**–విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించే సిబ్బంది పట్ల, కఠినంగా వ్యవహరించాలి**

**–ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరు కావాలి**

**–ప్రతి ఆసుపత్రి వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి, –వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమావేశం నిర్వహించారు. సివిల్ ఇన్ ఫ్రా, వైద్య శాఖ సిబ్బంది హాజరు నమోదు, వైద్య కళాశాలలో ఔట్ సోర్సింగ్ నియామకాల ప్రక్రియ, డ్రగ్స్ (మందుల) నిల్వల సద్వినియోగం, ఆసుపత్రుల నిధుల వినియోగం మొదలగు వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన, స్పందించే విధానం చాలా దారుణంగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే స్పృహ లేకపోతే పని చేయవద్దని అన్నారు. పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని, ఇది లేకుండా ఎంత మౌళిక వసతులు కల్పించినా ప్రజలలో విశ్వాసం కల్పించలేమని అన్నారు. జిల్లాలోని పి.హెచ్.సి, సబ్ సెంటర్, జనరల్ ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు, ఎం.సి.హెచ్ లలో పని చేసే వైద్య సిబ్బంది, ఇతర సిబ్బంది బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి షోకాజ్ నోటీ సులు జారీ చేయాలని, అనుమతి లేకుండా తీసుకున్న సెలవులకు జీతం కట్ చేయాలని అయినప్పటికీ పద్ధతి మార్చుకోకపోతే మెడికల్ కౌన్సిల్ కు రాయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, ఆప్తామాలజిస్ట్, డెంటిస్ట్, పిడియాట్రీషియన్, ఈ.ఎన్.టి, గైనిక్, దర్మటాలజీ విభాగాలలో వైద్యుల పనితీరు నిరంతరం పర్యవేక్షిస్తూ ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ప్రతిరోజు ఆసుపత్రికి వైద్యులు ఎప్పుడు వస్తున్నారు, డ్యూటీ వదిలి ఎప్పుడు వెళ్తున్నారు, వంటి వివరాలు బయోమెట్రిక్ అటెండెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే వారం రోజులలో ప్రతి ఆసుపత్రిలోని ఫార్మసి వద్ద అందుబాటులో ఉన్న మందుల వివరాలు ప్రదర్శించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు. ఆసుపత్రులలో వైద్యుల రూమ్ వద్ద ఆ డాక్టర్ రౌండ్ లకు ఎప్పుడు వెళ్తారో టైమింగ్ రాసి పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఆసుపత్రి దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, దీనికి ఆరోగ్య మిత్ర సేవలు వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మంలో నియోజకవర్గాల వారీగా ఆసుపత్రిలో మౌళిక వసతుల కల్పన క్రింద మొత్తం 23 పనులు మంజూరు కాగా 2 పూర్తి చేశామని, 15 పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో 4 ఎస్.టి.పి. ల నిర్మాణం పనులు నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత షెడ్యూల్ లోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలోని జనరల్ ఆసుపత్రి, ఎం.సి.హెచ్. డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని, ఆసుపత్రిలో ఎన్ని టాయిలెట్స్ ఉన్నాయి, వాటి ఔట్ లెట్ ఎంత మొదలగు వివరాలు పరిశీలిస్తూ ఎఫ్.ఎస్.టి.పి. నిర్మాణం జరగాలని అన్నారు. ఎం.సి.హెచ్. టాయిలెట్ల రెనోవేషన్ పనులు పురోగతి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. సబ్ సబ్ సెంటర్ ల నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు నిధులను డిఎంఎఫ్టీ నుంచి మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 7 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు వెంటనే రెండు లక్షల చొప్పున నిధులు కేటాయించడం జరుగుతుందని, అత్యవసరమైన పనులకు, అవసరమైన సామాగ్రి కొనుగోలుకు వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. రాజేశ్వర్ రావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. సుబ్బారావు, డిసిహెచ్ఎస్ సూపరింటెండెంట్ డా. కె. రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్‌లో దీపావళి ఉత్సవాలు







**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

శ్రీ చైతన్య పాఠశాలలో దీపావళి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. స్కూల్ ఆవరణన్ని దీపా లతో అలంకరించారు.దానిలో భాగంగా పిల్లలకి దీపావళి పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు చక్కగా వివరిం చారు. వి ద్యార్థులు టపాసులు కాల్చి సందడి చేశారు బాణాసంచా కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల్ని ఉపాధ్యాయులు వివరి ంచారు. ఈ కార్యక్రమంలో సంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య , డీజీ ఎం చేతన్ , ప్రిన్సిపల్ నీరజ, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, పిపిటి ఇంచార్జి గీత మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ఘనంగా డిప్లొమా ఫ్రెషర్స్ డే



**ఖమ్మం (సూర్య బ్యూరో):** స్థానిక యస్.బి.ఐ.టి. డిప్లొమా కళాశాలలో ఈ రోజు ఫ్రెషర్స్ డే ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం కళా శాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ పేదరికము, ఆర్థిక ఇబ్బందుల కారణంగా తమ విద్యకు ఆటంకం కలుగకుండా కష్టపడి చదవాలని సూచించారు. ఇంటర్ నుండి కాకుండా డిప్లోమ నుండి ఇంజనీరింగ్ కు వస్తే అధిక నైపుణ్యాన్ని ప్రదర్శించవచ్చని చెప్పారు. ప్రణాళిక బద్ధమైన మరియు నైపుణ్యాభివృద్ధి గల విద్యతోనే సరియైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అందుకు తగ్గట్టు తమ కళాశాలలో బోధనా పద్ధతులు, శిక్షణా కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కావున విద్యార్థులందరూ ఈ అవకాశాలను వినియోగించుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా కృష్ణ గారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ జి. ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. యస్. శ్రీనివాసరావు, డా. జె. రవీంద్రబాబు, డిప్లోమా ఇన్ ఛార్జి యమ్.డి. జహీరుద్దీన్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.







# ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన గరిడేపల్లి

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారిగా(ఆర్డీవో ) గరిడేపల్లి నంసింహారావు బుధవారం స్థానిక కార్యాలయంలో పదవీ బా ధ్యతలు చేపట్టారు ఈయన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు గతంలో ముదిగొండ తాసీల్దారుగా పనిచేసిన అనుభవం ఉంది. బాధ్య తలు చేపట్టిన అనంతరం మర్యాదపూ ర్వకంగా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని కలిసి పూలమొక్క అందించారు.

# అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌ను సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం సూర్య బ్యూరో**





ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ కమిషనర్ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏవో) ఎస్.కె. అక్తరునీ సాబేగం ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువ లతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ హోదాలలో భాద్యతయు తమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలు అందించి పోలీస్ శాఖ మన్ననలు పొందారని పోలీస్ కమిషనర్ కొనియాడారు. రిటైర్‌మెంట్ తన వృత్తికే కాని వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్పైకు సన్మానంఉద్యోగ విరమణ పొందిన ఖమ్మం వన్ టౌన్ ఏఎస్పై పి.సీతయ్య ను పోలీస్ కమిషనర్ కార్యాలయం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లాంఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీలు వేంకటేశ్, సాంబరాజు, మల్లయ్య, ఆర్ ఐ కామరాజు , సురేష్, శ్రీశైలం, మినిస్ట్రీయల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు దీపావళి వేడుకలు





**ఖమ్మం (సూర్య బ్యూరో):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుమారుడు, మనుమరాలుతో కలిసి దీపావళి వేడుకలలో పాల్గొన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసంలో బుధవారం సాయంత్రం వేడుకలు ప్రారంభించారు.ఎంపీ వద్దిరాజు తన కుమారుడు నిఖిల్ చంద్ర, మనుమరాలుతో కలిసి సరదాగా చిచ్చుబుడ్లు కాల్చారు, మనుమరాలు సహస్రికను ఉత్సాహపర్చారు.

## జాతీయస్థాయి పోటీలకు మధు కళాశాల విద్యార్థిని ఎంపిక

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**



ఈనెల 29న సికింద్రాబాద్ లో జరిగిన రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 19 టోర్నమెంట్ బాలికల విభాగంలో మొదటి స్థానం సాధించిన స్థానిక మధు జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వాసిరెడ్డి వేదశ్రీ నవంబర్లో మధ్యప్రదేశ్ జరుగు జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో జరుగు టోర్నమెంట్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున అర్హత సాధించింది.ఈ సందర్భంగా మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి వీరభద్రరావు విద్యార్థిని వేదశ్రీని అభినందించి,జాతీయ స్థాయి అండర్ 19 టోర్నమెంట్లో 40వ స్థానం అంతర్జాతీయ టోర్నమెంట్లో 465 ర్యాంకును కలిగి ఉందని హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా మల్లెంపాటి ప్రసాద్ రావు మల్లెంపాటి రంజిత్, నర్మదా రాంబాబు చారి పిడి సత్యనారాయణ తదితరులు విద్యార్థిని అభినందించారు.






## నాచేపల్లిలో పరలోకపు గవిని ప్రార్థన మందిరం వార్షికోత్సవం

**- నా మందిరంలో ఒక దినము గడుపుట వెయ్యి దినాలకు సమానం**

**-దైవ వర్తమానికులు పాస్టర్ డేవిడ్ రాజ్ వడ్లముడి**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పరలోకపు గవిని ప్రార్థన మందిరం ఏర్పాటు చేసుకుని రెండు సంవత్సరాలు ముగించుకుని మూడో సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా సంఘ పెద్ద కాలెపొంగు బాబూరావు అధ్యక్షతన స్థానిక సంఘ కాపరి వడ్లముడి డేవిడ్ రాజ్ సంఘ సభ్యులు వార్షికోత్సవ దినోత్సవాన్ని బుధవారం ప్రత్యేక ప్రార్థనలతో మందిర ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంఘ కాపరి పాస్టర్.వి.డేవిడ్ రాజ్ మాట్లాడుతూ...దేవుని నామాన్ని బట్టి కట్టబోవు నూతన మందిరం మనుషులకు కాదు దేవుడైన యెహోవాకే అని వెల్లడించారు. దేవుని మందిరమునకు వెలుతువని చెప్పినప్పుడు నేను సంతోషించేదని చెప్పాను. యెహోవా నా కాపరి నాకు లేని కలుగదని దావీదు వలె నీవు నేను ఉన్నట్లయితే దేవుడు మహా కృప కాపుదల ఉండునని వెల్లడించారు. అడుగుడి మీకు ఇవ్వబడును వెదకుడి మీకు దొరుకునుఅని లేఖనాలు సెలవిస్తూ ఉండగా అడుగుతూ వెతుకుతూ ఆరాధించేవారిగా అనునిత్యము ఆయన సన్నిధిలో ఉండాలని చెప్పారు. జీవిత ప్రయాణంలో మనల్ని మనం తగ్గించుకుంటూ దేవుని నామాన్ని హెచ్చించాలని వెల్లడించారు. దేవుని యందు భయభక్తులు కలిగి ఉండుట జ్ఞానానికి మూలం అనిచెప్పారు. కార్యక్రమం అనంతరం కల్చరల్ ప్రోగ్రామ్లో లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు,సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి

**-ఇరువురికి గాయాలు**

**మధిర సూర్య మేజర్ న్యూస్**

మధిర మండలంలోని దెందుకూరు గ్రామ శివారు వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగా, ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మధిర నుండి దెందుకూరు కు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న చల్ల చందు, బాజా గోపి, బాజాసాయి లో మోటార్ సైకిల్ను దెందుకూరు శివారు ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం మోటార్ సైకిల్ ను ఢీ కొట్టింది. ప్రమాదంలో భాజా సాయి (24) అక్కడికక్కడే మృతి చెందగా. మిగిలిన ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దోర్నాల రామకృష్ణ తక్షణమే సంఘటన స్థలానికి వెళ్లి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. తీవ్ర గాయాలైన చందును పరీక్షించిన వైద్యుడు మోదుగు వెంకటేశ్వర్లు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు.

## తెలంగాణ రాష్ట్రంలో బిజెపి 30 లక్షలు సభ్యత్వాన్ని కలిగి ఉంది

**-ప్రపంచంలో చైనా తర్వాత అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్నది బిజెపి పార్టీనే**

**-బిజెపి క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలోతెలంగాణ ఇన్చార్జి గోలి మధుసూదన్ రెడ్డి**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ 30 లక్షల సభ్యత్వం కలిగి ఉందని ప్రపంచంలో చైనా తర్వాత అతి ఎక్కువ సభ్యత్వం కలిగి ఉన్న పార్టీ బిజెపి తెలంగాణ సభ్యత్వ నమోదు ఇంచార్జి గోలి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శ్రీశ్రీ హెూటల్ లో జరిగిన బిజెపి క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం సందర్భంగా జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, అభ్యర్థి తాంధ్ర వినోద్ రావులు మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారినీ జైలుకు పంపిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ఇప్పుడు నిద్ర మత్తులో ఉన్నారనీ విమర్శించారు. గతంలో ఇచ్చిన హామీలు, ఎక్కడ అవినీతి జరిగిందో, అక్రమంగా స్థలాలు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తాహసిల్దార ంలుగా పనిచేసి అవినీతికి పాల్పడి చట్టాన్ని ఉల్లంఘించినవారిని జైల్ కి పంపిస్తాం అనీ మాట తప్పారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక తాను ముక్కలేనని, భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాకుండా కాంగ్రెస్ బి ఆర్ ఎస్, అడ్డుకునే అవకాశం ఉంటుందని ఆరోపించారు. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. బిజెపి నిభందనలు ప్రకారం 6 ఏళ్ల కు ఒక్కసారి సభ్యత్వం ఇస్తామని, 3 ఏళ్లకు నిర్మాణం లో మార్పులు జరుగుతాయన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో చాలా మార్పు లు వస్తున్నాయనీఎన్నికలకు మందు కాంగ్రెస్ ఇచ్చినా 6గ్యారెంటీ లు పూర్తి స్థాయి అమలకు నోచుకోలేదనీ విమర్శించారు. అరకొర ఋణ మాపీలు చేసీ... రైతులను మోసం చేసిందనీ, ధాన్యానికి క్వింటాకు 500 ఇస్తాం అన్నారనీ, ఇప్పుడు సన్నం ధాన్యం కు ఇస్తాం అంటున్నారనీ విమర్శించారు. నరేంద్ర మోడీ నాయకత్వం లో రైతులకు ఏ నష్టం రాకుండా చూసుకుంటున్నమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అన్నీ రకాల పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ జిల్లా ఇన్చార్జి ఎడ్ల అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, దొంగల సత్యనారాయణ, తక్కెళ్ళ పల్లి నరేందర్ లు పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్ రాథోడ్, నున్నా రవిలు, మహిళా మోర్చ రాష్ట్ర నాయకురాలు విజయారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య మరియు జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం

**-సన్మానించిన ఐ.ఎన్.టి.యు.సి నాయకులు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**







సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో సుమారు 35 సం.లుగా సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చేయుచున్న ఎం.వెంకటేశ్వర్లు ( కన్వేయర్ ఆపరేటర్ ) , ఎన్.వెంకటరమణ ( ఈ పి ఫీట్టర్ ) , మెడికల్ ఇన్వాల్యుడ్ అయినా పి.అంజిబాబు ( జనరల్ మజ్దూర్ ) ఉద్యోగులను ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని అభిన ందన జ్ఞాపికను అందజేసి పూలమాలలతో , శాలు వాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వర్లు , వెంకటరమణ , అంజిబాబు గత 35 ఏళ్ల క్రితం సంస్థలో నియామకమై రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు. సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ క్రమశిక్షణ పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన ఉద్యోగులు వెంకటేశ్వర్లు ,వెంకటరమణ, అంజి బాబు అది కారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవ ంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ రామారావు ,సీనియర్ నాయకులు చెన్నకేశవరావు , బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , కాసర్ల సమ్మయ్య , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐవీ రెడ్డి , సందీప్ , జగదీష్ మరాటి , రమేష్ , లింగమూర్తి , ఏ.వి రావు , హరికుమార్ , రమేష్ , బాలకృష్ణ , లింగమూర్తి , కిషన్ రావు , కాజా , కొమరయ్య , రత్నాకర్ , యాకుబ్ షరీఫ్ , కేతినేని శ్రీనివాస్ , బాలకృష్ణ , సత్యనారాయణ , కలవల శ్రీనివాస్ , బాలకృష్ణ , తిరుమల రావు , మోహన్ రావు , రషీద్ , రాము , శ్రీధర్ , మొయినుద్దీన్ , రవి శంకర్ , చెరుకు రాజు , చంద్రశేఖర్ , రషీద్ , శ్రీనివాస్ , మున్వర్ ఖాన్ , కట్ట కృష్ణ , మురళి సునీల్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్‌లో "దీపావళి వేడుకలు"



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్లో దీపావళి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల విద్యా ర్థిని, విద్యార్థులు రకరకాల ఆకారాలలో దీపాలను వెలిగించి కండ్లు మిరుమిట్లు గొలిపే విధంగా రంగు రంగుల కాంతివంతమైన కాకరవత్తులను వెలిగించి ఒక రోజు ముందుగానే దీపావళికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ, దీపావళి పండుగను కాలుష్య రహితంగా, పర్యావరణ హితంగా జరుపుకోవాలని తారాజువ్వలాగా ఆకాశమే హద్దుగా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటూ మీ భవిష్యత్తు అంతా దీపావళి వెలుగుల మాదిరి ప్రకాశవంతం కావడానికి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందని ప్రత్యేకంగా తెలియజేశారు. దీపావళి ప్రత్యేకతను తెలియచేస్తూ చెడుపై మంచి విజయానికి చిహ్నంగా దీపావళిని జరుపుకుంటారని అందరి జీవితాలలో అంధకారం తొలిగి వెలుగులు నిండాలని సుఖసంతో షాలతో ఉండాల ని విద్యార్థులను ఆశీర్వదించి అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలి యజేశారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ పరా ్యవరణ హితమైన దీపాల వెలుగులతో దీపావళి జరుపుకోవాలని విద్యార్థులు టపాసులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసు కోవాలని తెలియజేస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ. ఉప్రా ధ్యాయేతర సిబ్బంది పాల్గొని దీపావళి సంబరాలను జరుపుకున్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక

**-మాజీ ఎంపీ నామ,-దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి అనేది కుల, మత, వర్గాలకు అతీతంగా సమైక్యంగా జరుపుకునే దివ్య దీప్తుల పం డుగ అని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి పండుగ జరుపుకోవడం మన భారతీయ సంప్రదాయం అని ఆయన వివరించారు. ఈ దీపావళి ప్రతీ ఇంటా వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజ లంతా సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలందరు ఈ పండుగ పర్వదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చే సమయం లో తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన ప్రజలకు సూచించారు.

# విద్యుత్ చార్జీల పెంపును ఈఆర్సి తిరస్కరించడంలో బిఆర్ఎస్ కీలకపాత్ర

**-మాజీ ఎంపీ నామ**




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) తిరస్కరించినందుకు గాను, రాష్ట్ర ప్రజలపై రూ. 18,500 కోట్ల భారం పడకుండా ఆపినందుకు విజయ సూచికగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలు నియోజకవర్గాల్లో సంబురాలు జరపాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు విజయవంతమైన నేపథ్యంలో, బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ చార్జీల పెంపును ఈఆర్సి తిరస్కరించడంలో బిఆర్ఎస్ కీలకపాత్ర పోషించిందని నామ పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు బిఆర్ఎస్ నాయకులు విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించాలంటూ విద్యుత్ నియంత్రణ మండలిని కలిసి విజ్ఞప్తి చేయడంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపే 18,500 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ఈఆర్సి తిరస్కరించిందని తెలిపారు. గృహ వినియోగదారు పైన కూడా స్థిర చార్జీల పేరుతో విద్యుత్ భారం వేసేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది అన్నారు. ప్రస్తుతానికి, వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగం వరకు అన్ని రంగాలు సంక్షోభంలో కూరుకుపోయాయిన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే రాష్ట్ర రైతాంగానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు, అలాగే పారిశ్రామిక రంగానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో, విద్యుత్ సంస్థలు ఛార్జీల పెంపు ప్రతిపాదనలు తెస్తే, పేద ప్రజలపై భారం వేసేందుకు అప్పటి సీఎం కేసీఆర్ దానికి అంగీకరించలేదని ఈ సందర్భంగా గుర్తు చేసారు.

# కార్పొరేటర్ జగన్ మృతికి మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ మూడవ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ (జగన్మోహన్ రావు) మృతికి బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. డివిజన్ లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అందరితో ఎంతో కలుపుగోలుగా ఉండే జగన్ మరణం బాధాకరం అని నామ పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు నామ సానుభూతిని వ్యక్తం చేశారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-రాజేశ్వరపురం పీఏసీఎస్ సీఈవో బీ.వీరబాబు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాజేశ్వరపురం పీఏసీఎస్ సీఈవో బీ.వీరబాబు సూచించారు. మండలం లోని రాజేశ్వరపురం సోసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను బుధవారం ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి,డైరెక్టర్స్ దండా రంగయ్య, పుసులూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. రాజారాంపేట సోసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రం ను చైర్మన్ బాలాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రం ను మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంబించారు.కార్యదర్శి నాగేశ్వరీ. పైనంపల్లి సొసైటీ మాజీ చైర్మన్ నల్లాని మల్లికార్జున రావు, సూపర్వైజర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ హాబీబ్ నియామకం

**- అబ్దుల్ హబీబ్‌కు దక్కిన అరుదైన గౌరవం**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 30 :** పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు అబ్దుల్ హబీబ్ సత్తుపల్లి నియోజకవర్గం ప్రధానకార్యదర్శిగా నియమితులయ్యారు ఈ మేరకు అబ్దుల్ హబీబ్ ను సత్తుపల్లి డివిజన్ కార్యదర్శిగా ప్రకటిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాసరావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హాబిబ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తాను అనేక పోరాట కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం సమస్యల పరిష్కారం కోసం డివిజన్లోని తెలంగాణ ఉద్యమకారులతో సమన్వయంగా వ్యవహరిస్తూ సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం బలోపేతం కోసం తన వంతు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. తాను చేసినటు వంటి ఉద్యమ సేవలను గుర్తించి తనపై నమ్మకంతో నియోజకవర్గ కార్యదర్శిగా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డెక్కుతున్న వాహానాలు.....!

**-బ్యాంకు వద్ద అడ్డదిడ్డంగా నిలుపుతున్న వాహానాలు**

**-రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్న ప్రజలు**




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య వెంటాడుతుంది. రోడు పై అడ్డదిడ్డంగా వాహానాలు నిలుపుతున్నారు...దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రమాదాలకు వేదిక గా నిలుస్తుంది.నేలకొండపల్లి మండల కేంద్రంలో ఎస్బిఐ వద్ద ట్రాఫిక్ తీవ్రత ఎక్కువగా ఉంది.బ్యాంకు కు వచ్చే వారికి పార్కింగ్ స్థలం లేక రోడ్డు పైనే వాహానాలు నిలుపుతున్నారు.ద్విచక్ర వాహానాలతో పాటు కార్లు ను ఏకంగా రోడ్డు పైనే నిలుపుతున్నారు. దీని వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు అడ్డదిడ్డంగా వాహానాలు నిలపటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి బ్యాంక్ వద్ద వాహనాల పార్కింగ్ పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**- తెలిపిన మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 30 :** మనిషి తనలోని మూరత్వాన్ని, అజ్ఞానాన్ని తొలగించుకుని జ్ఞాన దీపాలను వెలిగించుకోవాలనే తాత్వికతను దీపావళి పండుగ మనకు అందిస్తుందని సండ్ర తెలిపారు. దీపావళి పర్వదినానికి హిందూ సంస్కృతిలో ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు.నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని దీపావళి సందర్భంగా సండ్ర ప్రార్థించారు.

# సకల ఉద్యోగుల, సమ్మేళనం, సమారాధనను విజయవంతం చేయండి

**-అతిధులకు అసౌకర్యం కలిగించొద్దు**

**-కార్యక్రమం అసాంతం అప్రమత్తతతో ఉండాలి**

**-జే.ఏ సి.సెక్రటరీ జనరల్ ఏలూరి**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** నవంబర్ నెల 3వ తేదీన జరిగే ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమం నిర్వహించే చెరుకూరి వారి తోటను జే.ఏ.సి సెక్రటేరీ జనరల్ ఏలూరి సందర్శించారు. బుధవారం హైదరాబాద్ నుండి వచ్చిన అయన 3వ తేదీ జరిగే కార్యక్రమ వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రధాన వేదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు వేరే మరొక వేదిక ను ఏర్పాటు చేశామన్నారు. అలాగే ముఖ్య అతిధులు, విశిష్ట అతిధిలు, జిల్లా అధికారులు, ఇతర ఉన్నతాధికారులు, మంత్రులు, ఎం ఎల్ ఏ లు వంటి వారిని ఆహ్వానించడం ముగిసిందన్నారు. ఆ రోజు జరిగే కార్యక్రమానికి వచ్చిన వారిని సాధారంగా ఆహ్వానించేందుకు ప్రత్యేక బృందాలను కేటాయించినట్లు తెలిపారు. భోజనాలు, పార్కింగ్, బస వంటి కార్యక్రమాలకు సైతం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. అత్యంత ఘనంగా జరిగే కార్యక్రమం ఐనందున ఎక్కడ లోటు లేకుండా చూసుకోవాల్సిన భాద్యత నిర్వాహకులపై ఉందని ప్రతీ ఒక్కరూ భాద్యతగా వ్యవహారించాలని కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాపితంగా ఉన్న అన్ని కేడర్ల ఉద్యోగులు కుటుంబాలతో పాటు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు



# మావోయిస్టుల ఇలాకాలో మోగనున్న మొబైల్ ఫోన్లు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–



మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. మారుమూల ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించడమే కాకుండా ప్రైవేటు మొబైల్ కంపెనీలకు భద్రతా భరోసా కల్పిస్తూ వారిచే మొబైల్ టవర్లను నిర్మించి మారుమూల గ్రామాల్లో సైతం మొబైల్ ఫోన్ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ముద్వెండి, కవర్ గావ్ గ్రామాల్లోని ప్రజలకు దీపావళి కానుకగా జియో మొబైల్ నెట్వర్క్ టవర్లను ప్రారంభిస్తున్నారు. రెండు గ్రామాల ప్రజలకు ఇప్పుడు బయటి ప్రపంచంతో సంబంధాలు మెరుగవుతాయని వారు అభిప్రాయ పడుతున్నారు. కాగా గతంలో ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని పలు గ్రామాల్లోని మొబైల్ టవర్లను మావోయిస్టులు ధ్వంసం చేసిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ముద్వెండి, కవర్ గావ్ గ్రామాలలో ఏర్పాటు మొబైల్ టవర్లకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లుగా తెలుస్తోంది.

# అదనపు గేట్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి



చర్ల, సూర్య ( మేజర్ న్యూస్)–

చర్ల దుమ్ముగూడెం మండలాల రైతులకు వరప్రదాయనిగా ఉన్న తాలిపేరు ప్రాజెక్టుకు ఉన్న 25 గేట్లకు అదనంగా మూడు గేట్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి కుడికాలువ ఆయకట్టు చివరి భూముల వరకూ సాగునీరు అందించాలని తెలంగాణా రైతు సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రైతు సంఘం చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్ లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యలమంచిలి వంశీకృష్ణ మాట్లాడుతూ జపాన్ నిధులతో నిర్మాణం చేపట్టిన అదనపు గేట్లు నిర్మాణ పనులు పూర్తికాక అసంపూర్తిగా మిగిలిపోయాయని, అదనపు గేట్ల నిర్మాణం పూర్తయి వినియోగంలోకి వస్తే కుడి కాలువ ఆయకట్టు రైతులకు మేలుజగుతుందని అన్నారు. స్పందించిన ఈఈ మాట్లాడుతూ నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారు చేతులెత్తేయడంతో మళ్ళీ టెండర్ ను ఆహ్వానించామని త్వరలోనే పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం చెల్లి, దుమ్ముగూడెం అధ్యక్షులు సోడి నారాయణ, బుల్లి సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు, మండల నాయకులు దొడ్డి హరినాగవర్మ తదితరులు పాల్గొన్నారు.

# రంబాయమ్మ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ మండల నాయకులు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–





మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామ ంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు మాతృమూర్తి రాంబాయమ్మ వర్ధంతికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హాజరైయ్యారు. ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు.పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు,పోతురాజు నాగ రాజు,మోదుగు రామకృష్ణ , కోట కుమార్ బాబు,కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు గోపు రామకృష్ణ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రూ.18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ఆపిన టిఆర్ఎస్

## – విజయం సాధించినందుకు సంబరాలు జరుపుకున్న టిఆర్ఎస్ శ్రేణులు

## – సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, డిందిగల రాజేందర్

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–





తెలంగాణ ప్రజల పై భారీ విద్యుత్ భారాన్ని మోపకుండ ప్రభుత్వాన్ని నియంత్రించిన భారత రాష్ట్ర సమితి పార్టీ పని తీరు గొప్పదని ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు బానోతు హరిప్రియ అన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న రూ.18,500 విద్యుత్ చార్జీల భారాన్ని టిఆర్ఎస్ శ్రేణులు ఆపిన సందర్భంగా జరిపిన సంబరాల్లో హరిప్రియ, రాజేందర్ మాట్లాడారు. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ఈ సంబరాలు జరుపుకు ంటున్నామని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచలేదని, కేవలం 10 నెలల్లోపు 18,500 కోట్ల రూపాయల విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే, ప్రధాన ప్రతిపక్షంగా టిఆర్ఎస్ వాటిని వ్యతిరేకించి పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈ ఆర్ సి ని ఒప్పించగలిగారని అన్నారు.మొత్తం ఉమ్మడి రాష్ట్ర చరిత్ర నుంచి మొదలుకొని ఇప్పటిదాకా ప్రధాన ప్రతిపక్షం యొక్క సహేతుకతను, న్యాయాన్ని విని సంపూర్ణంగా చార్జీల పెంపు ప్రతిపాదనలను ఈ ఆర్ సి తిరస్కరించడం ఇదే మొదటిసారనీ అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ఎవరు పనిచేసిన టిఆర్ఎస్ పార్టీ ఇదేవిధంగా ప్రతిఘటిస్తుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ,లకావత్ దేవిలాల్ నాయక్,11వార్డు కౌన్సిలర్ జే కె. శ్రీను, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, మాజీ వైస్ ఎంపీపీ దాస ప్రమోద్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర బావు సింగ్ నాయక్, ఇల్లందు పట్టణ కమిటీ ఎండి జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతాల హరికృష్ణ, రాచపల్లి శీను, నారపాక వసంతరావు, కాసాని హరిప్రసాద్ యాదవ్, సామల రవితేజ సంద ప్రవీణ్, కడకంచి వీరస్వామి, చాంద్ పాషా,గడ్డి శీను, కిషన్ పాసి,లలిత్ పాసి,రామ్ లాల్ పాసి, సనా రాజేష్, ఎస్ కే సర్దార్, మునిగంటి శివ, ఎస్.కె ఇమ్రాన్, ఇల్లందు మండలం మాజీ కో ఆప్షన్స్ సభ్యులు ఘాజి, ఇల్లందు మండల ఇంచార్జ్ యలమద్ది రవి, ఇల్లందు మండలం ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం,నీలం రాజశేఖర్, ఇల్లందు మండల నాయకులు, అజ్మీర కవిత,భూక్యా సురేష్, మంచాల జాన్ బాబు, భూకే దేవిల, ముల్లుగుండు. ఉపేందర్ రావు, సర్వేష్, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి, కోక్క సరిత, ఉపాధ్యక్షురాలు గంగ్రతి చంద్రావతి, బానోత్ మంగ, వంగుడోత్ మల్సూర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ కార్మికులకు సిపిఐ, ఏఐటీయూసీ అండగా ఉంటుంది

## – వేతనాల చెల్లింపు సమస్యను త్వరలో పరిష్కరిస్తాం

## – కూనంనేని చొరవతో వేతనాల చెల్లింపు సమస్య పరిస్కారం అవుతుంది

## – సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–




పాల్వంచ మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికులకు సిపిఐ, ఏఐటీయూసీ అండగా ఉంటుందని, వేతనాలకు సంబందించిన సమస్యను త్వరలో పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో బుధవారం జరిగిన పాల్వంచ మున్సిపల్ స్వచ్ఛ కార్మికుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం, ఇల్లందు మున్సిపాలిటీల్లో ఆయా మున్సిపల్ శాఖల నుంచి వేతనాలు చెల్లింస్తుండగా పాల్వంచ మున్సిపాలిటీలో అందుకు భిన్నంగా కుటుంబ యజమానులనుంచి డబ్బులు వాసులు చేసుకోవాలనే నిబంధన వల్ల కార్మికులు నష్టపోతున్నారన్నారు. కుటుంబ యజమానులనుంచి కార్మికులు చీదరింపులకు గురి అవుతున్నారన్నారు. మున్సిపల్ శాఖా ద్వారా వేతనాలు చెల్లించేందుకు స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, ఇప్పటికే జిల్లా కలెక్టర్, మున్సిపల్ శాఖా మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారని, త్వరలో సమస్యకు పరిస్కారం లభిస్తుందన్నారు. కార్మికులకు అన్యాయం జరగనివ్వబోమని వారికి అండగా నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, నాయకులు పాటి మోహన్, బాలాజీ, నాగరాజు, పాషా, హుస్సేన్, కార్తీక్, లాలూ, సంధ్య, రాము, రాణి తదితరులు పాల్గొన్నారు.

# దుద్దుకూరి రాంబాయమ్మ ప్రధమ వర్ధంతి కార్యక్రమం



## – హాజరై చిత్రపటానికి నివాళులర్పించిన లేళ్ల వెంకటరెడ్డి

## – ఆమె జ్ఞాపకార్థం ఐస్ బాక్స్ ను పంచాయతీకి అందించిన కుమారులు

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–



వెంగన్నపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు మాతృమూర్తి దుద్దుకూరి రాంబాయమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,సొసైటీ మాజీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి హాజరై రాంబాయమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం రాంబాయమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారులు నరసింహారావు,మధుసూదన్ రావు వెంగన్నపాలెం గ్రామ పంచాయతీకి ఐస్ బాక్స్(ఫ్రిజర్)ను వెంకటరెడ్డి సమక్షంలో అందచేసారు.ఈ కార్యక్రమంలో దారావతు రాంబాబు,సాయిల కృష్ణయ్య, పురస్తపురపు శీను,నర్వినేని పుల్లారావు,శిరంశెట్టి భూపతిరావు,యలమద్ది కామేశ్వరరావు,గాదె వీరయ్య,సాయిల గంగయ్య,దిద్దుకూరి వెంకటేశ్వర్లు,నాగేశ్వరరావు,గుంటక నరసింహారావు,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు మూలమలుపుల వద్ద నెమ్మదిగా వెళ్లాలి ఎస్సై స్వప్న

## - ప్రమాదాలు నివారణలో భాగంగా డెమో పోర్ట్రెయిట్ ఏర్పాటు

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)– జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనదారులు మూల మలుపుల వద్ద గ్రామాల వద్ద తమ వాహన వేగాన్ని తగ్గించి నెమ్మదిగా వెళ్లాలని చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న సూచించారు. మంగళవారం జాతీయ రహదారిపై ప్రమాదల నివారణలో భాగంగా చంద్రుగొండ పోలీస్ ఆధ్వర్యంలో అయ్యన్నపాలెం మూలమలుపు వద్ద డెమో కారు కటౌటు, హెడ్ కానిస్టేబుల్ రవిని పోలిన కటౌట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జాతీయ రహదారిపై మూలమ లుపుల వద్ద కొత్తగా వచ్చే వాహనదారులకు మూలమలుపులు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారని. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మూలమలుపు వద్ద పోలీస్ పెట్రోలింగ్ వాహనం, హెడ్ కానిస్టేబుల్ చిత్రాన్ని పోలిన కటౌట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా వాహనదారులు మూలమలుపుల వద్దకు రాగానే పోలీస్ వాహనాన్ని, కానిస్టేబుల్, ను



చూసి తమ వాహన వేగాన్ని తగ్గించడంతోపాటు నెమ్మదిగా వెళ్లడం ద్వారా ప్రమాదాలు జరగకుండా ఉంటాయనే ఉద్దేశంతో ఇవి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనదారులు రోడ్డు భద్రతలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ కోటి, కే శివకుమార్, హోంగార్డు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో నీళ్లు నింపి రైతుల పొలాలకు నీళ్లు అందించాలి

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– కోయగూడెం ఓపెన్ కాస్ట్ ద్వారా చెరువులో నీళ్లు నింపి రైతుల పొలాలకు నీళ్లు అందించాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ బుధవారం సింగరేణి అధికారులను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కోయగూడెం ఓపెన్ కాస్ట్ ద్వారా పరిసర గ్రామాలలో ఉన్న చెరువు లోని నీళ్లు త్వరగా అడుగున చేరుతున్నాయని, దానివల్ల రైతులు ఆయా చెరువుల కింద ,వేసుకున్న వరి పొలంలోని పంట పండకుండా ,చివరి దశకు వచ్చి నీళ్లు లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కష్టపడి వరి పంటను మొదటి దశ నుంచి కాపాడుకుంటూ వస్తూ ,పెట్టుబడులు ఆ పంటలకు పెడుతూ చివరి దశకు వచ్చి చెరువులో నీళ్లు అడుగున చేరడం వలన ,ఆ వరి పంట ఎండి పోతున్నాయని రైతులు నష్టపోతా ఉన్నారని అన్నారు. కాబట్టి తెల్లవాగు



చెరువు,జెత్య తండా, చంద్రయ్య చెరువు– రావులపాడు, గడ్డి చెరువు,లచ్చగూడెం, చాకలి ఒర్రె, సుక్కాల బోదు, వాటి కింద సుమారు 1500 ఎకరాలు వరి పొలాన్ని రైతులు పండిస్తున్నారు. వారందరూ కూడా గిరిజన ప్రజలే , ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ బాంబు పేలుళ్ల వల్ల వేసిన వరి పొలం ఎండిపోతుండడం వలన ,ఆయా గ్రామాలలో ఉన్న గిరిజన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ అధికారి చెరువులను నింపి రైతుల వరి పంటకు నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. పరిసర గ్రామాలలోని చెరువుల ద్వారా నీళ్లు అందక ఎండిపోయిన వరి పంటలకు టేకులపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు.

# పెద్దమ్మగుడిలో ఘనంగా "రుద్రహోమం"





పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )– మాన శివరాత్రిని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు "రుద్రహోమం" బుధవారం ఉదయం ఆలయ ఆవరణలోని యాగశాలలో నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి, స్వామివారి ఉత్సవమూర్తులను దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి మండపారాధన, గణపతి పూజలు తదితర పూజలు జరిపి అనంతరం రుద్రహోమం నిర్వహించి చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడినది. ఇట్టి రుద్రహోమంలో ఇద్దరు దంపతులు పాల్గొన్నారు. అనంతరం రుద్రహోమంలో పాల్గొన్న దంపతులకు అర్చకులు ఆశీర్వచనంతో పాటు శేషవస్త్రప్రసాదము అందచేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.-అమ్మవారిని దర్శించుకున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాసశివరాత్రి సందర్భంగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ రాందాస్నాయక్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదంను అందచేశారు.

# పాత ఇనుము షాపును ఆకస్మింగా తనిఖీ చేసిన ఎస్ఐ స్వప్న

## - అనుమానస్పద వస్తువులు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)– చంద్రుగొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న పాత ఇనుము షాపును చంద్రుగొండ ఎస్సై జి స్వప్న తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆమె షాపులో కొనుగోలు చేసిన వస్తువులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అనుమానస్పద వస్తువులను ప్రభుత్వానికి సంబంధించిన స్ట్రాప్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో కూడా కొనుగోలు చేయవద్దన్నారు. ఏదైనా వాహనాలకు సంబంధించిన వస్తువులు, సింగరేణి, రైల్వే, కు సంబంధించిన వస్తువులను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు అలాగే ఏదైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ట్రాన్స్ ఫారమ్ లోని కాపర్ వైర్లు, మోటర్లు, వంటి, వస్తువులు షాపుకు వచ్చినప్పుడు వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. అలా కాదని పోలీసు వారి ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలతో పాటు నాన్ బెయిలబుల్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్స్ కోటి, శివకుమార్, హోంగార్డు సురేష్, పాల్గొన్నారు.

# నవంబర్ 6 నుండి ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం.- కోటా రవికుమార్,ధన్సింగ్





ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– నవంబర్ 6 నుండి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి కుటుంబ సర్వే ప్రారంభం కానున్నదని ఇల్లందు ఎమ్మార్వో కోట రవికుమార్ ఇల్లందు ఎంపీడీవో ధన్సింగ్, మున్సిపల్ డిఇ మురళి తెలిపారు. జె కే సి ఆర్ క్లబ్ లో బుధవారం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి ఇంటింటి కుటుంబ సర్వే కి సంబంధించిన ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. నవంబర్ 1 నుండి 3 వరకు మండలంలో పట్టణంలో ఎన్ని ఇండ్లు ఉన్నాయో గుర్తించాలని, నవంబర్ 6 నుండి సామాజిక ఆర్థిక విద్య ఉపాధికి సంబంధించిన కుటుంబ సర్వే ప్రారంభమవుతుందని,ఈ సర్వేలోప్రతి ఇంటి నుండి 75 ప్రశ్నలతో కూడిన వివరాలను పత్రంలో ఏ విధంగా పొందుపరచాలో శిక్షణ ఇచ్చామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ మేనేజర్ అంకుషావలి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, ఇల్లందు రెవెన్యూ అధికారులు ఆదినారాయణ కామేశ్వరరావు, రెవిన్యూ యుడిసి రాజు, సుభాష్ నగర్ జిపి సెక్రటరీ అజార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్ )– కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పండుగను ఐకమత్యంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. బాణసంచా విషయంలో పిల్లల పట్ల పెద్దలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఇల్లందు మండల ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమం



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కు సంబంధించిన శిక్షణ కార్యక్రమం స్థానిక జెకె కాలనీ సి ఈ ఆర్ క్లబ్బులో జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు తాసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ వచ్చేనెల 11వ తేదీ నుండి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు. ఇల్లందు మున్సిపాలిటీ నుండి 81 మంది న్యూమరేటర్లు, ఇల్లందు నుండి 139 మంది న్యూమరేటర్లు, అదేవిధంగా 22 మంది సూపర్వైజర్లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారని రవికుమార్ తెలిపారు.

# సొసైటీలో రుణాలు పంపిణీ



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండలం పిఏసిఎస్ బేతంపూడి సంఘంలో రుణాలు తీసుకున్న సభ్యులకు ఒకే కుటుంబం నుండి నలుగురికి సంఘంలో రుణమాఫీ కావడంతో ,ఆ యొక్క రుణమాఫీని బుధవారం తిరిగి రుణాలను పిఏసిఎస్ బేతంపూడి సంఘ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు, డిసిసిబి డైరెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పి ప్రేమాచారి ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు టన్ను ధర రూ.3,400 3 టన్నులు చెరుకు విత్తనం ఉచితం

## -డిసెంబర్ 7న చెరుకు క్రషింగ్ ప్రారంభం
## -కేన్ సీనియర్ మేనేజర్ రామారావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఈ ఏడాది చెరుకు మద్దతు ధర ను ప్రకటించింది. టన్ను రూ. 3,400 గా నిర్ణయించారు. ఈ మేరకు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మండలం లోని రాజేశ్వరపురం లో బుధవారం యాజమాన్యం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేన్ సీనియర్ మేనేజర్ రామారావు మాట్లాడుతూ...ఈ ఏడాది సీజన్ కు గాను డిసెంబర్ 7 చెరుకు క్రషింగ్ ను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కిందటి సంవత్సరం కంటే ఈ . ఏడాది టన్నుకు రూ. 210 అధికంగా చెల్లిస్తున్నట్లు తెలిపారు. కొత్తగా చెరుకు నాటే రైతులకు ప్రతీ ఎకరానికి 3 టన్నుల చెరుకు విత్తనం కానీ లేదా సమానంగా ఖరీదు దాదాపు 10,200 నర్సరీ మొక్కలు రాయితీగా ఇవ్వనున్నట్లు తెలిపారు. చెరుకు రైతులకు టన్నుకు పావు కేజీ పంచదారను అందించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంకా రైతులకు అనేక రాయితీలు కల్పించనున్నట్లు తెలిపారు. రైతులు చెరుకు సాగు చేసి రాయితీలను పొందాలని సూచించారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడును పొంది తద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధితోపాటు ఫ్యాక్టరీ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ ఏవోలు సత్యనారాయణ, రామకృష్ణరైతు ప్రతినిధులు జండా రంగయ్య,పుసులూరి శ్రీనివాసరావు, రామారావు, పుసులూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

## -లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఇంఛార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి...



**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండలంలో జీళ్ళచెరువు గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పంపిణీ చేశారు. బుధవారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా జీళ్ళచెరువు గ్రామానికి చెందిన మల్లం వీరభద్రంకు రూ. 14వేలు, కత్తి వీరభద్రం కు రూ. 35వేలు చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫార్సు మేరకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. జరిగింది. ఆ చెక్కులను కూసుమంచిలోని మంత్రి క్యాంఫ్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొంత ఆసరాగా ఉంటుందన్నారు. పార్టీలకు అతీతంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రుణాలు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, సీనియర్ నాయకులు ఎడవెల్లి రాంరెడ్డి, పెంద్ర అంజయ్య, కేశవరెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, కొరివి వెంకటరత్నం, కొండ శ్రీనివాస్ రావు, మునుగంటి రాములు, శేఖర్ రెడ్డి, పల్లెబోయిన శ్రీను, కార్యకర్తలు హాజరైయ్యారు.

# స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్
# విడుదల చేసేంత వరకూ పోరాడతాం

## ౨- ఎస్ .ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు.



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-**

విద్యార్థులకు స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసేంతవరకు పోరాడుతామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యా అభిమన్యు అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్( ఎస్ ఎఫ్ ఐ ) ఇల్లందు మండలం కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై బుధవారం ఇల్లందు మండల డిప్యూటీ తహసిల్దార్ నవాబ్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యఅభిమన్యు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ,పీజీ,ఇంటర్మీడియట్,పారామెడికల్ కళాశాల యాజమాన్యాలు స్వయంగా కళాశాలలను బంద్ పెట్టి ఆందోళన చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందా అని ఆయన ప్రశ్నించారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు అందించే స్కాలర్షిప్, కళాశాలల ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. ప్రైవేట్ కళాశాలలో చదువులు పూర్తిచేసుకుని పై చదువులకు పోవాలంటే స్కాలర్షిప్,ఫీజ రియంబర్స్మెంట్ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించని పరిస్థితిలో ఫీజు కట్టి సర్టిఫికెట్లు తీసుకపోవాలని డిగ్రీ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులు పెట్టడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో మార్పు రావాలి అంటే కాంగ్రెస్ రావాలి అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద మధ్యతరగతి కుటుంబాల బతుకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కూడ గట్టి బలమైన ఉద్యమాలు నిర్మించి ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తామన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వ పునాదులు కదులుతాయని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఇల్లందు పట్టణ నాయకులు బానోత్ కిషన్, సాగర్, నవీన్, సుధీర్,రఘు, రవి, చరణ్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయానికై లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్వర న్యాయానికై లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని పారా లీగల్ వాలంటీర్ కొలిపాక నాగమణి సూచించారు. మండలం లోని గువ్వ లగూడెం లో ఉచిత న్యాయ సహాయం పై బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేద బలహీనవర్గాల వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఎస్సీ,ఎస్టీలకు చెందిన వారికి,మానవ అక్రమ రవాణా బాధితులు, స్త్రీలు,పిల్లలు, మతిస్థిమితం లేనివారు,అవిటివారికి, సామూహిక విపత్తు, హింసాకాండ,కుల వైష్యమాలు,అతివృష్టి, అనావృష్టి భూకంపాలు, పారిశ్రామిక విపత్తులు వంటి విపత్తులలో చిక్కుకున్న వారికి న్యాయ సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయం పొందటానికి అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పారా వాలంటీర్స్ పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక శారీరక ఆనందాన్ని ఆరోగ్యాన్ని కలిగిస్తాయి

## – బండి రమేష్




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

స్ఫూర్తి షటిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం టూ స్థాయిలో దీపావళి సందర్భంగా నిర్వహించిన ఇన్విటేషన్ మెగా షటిల్ టోర్నమెంట్లో బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బండి రమేష్, ప్రముఖ న్యాయవాది మక్కెన రాము మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఆటలు ఆడాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. మక్కెన రాము స్పాన్సర్ చేసిన బహుమతులను అందించారు. అనంతరం సీనియర్ క్రీడాకారుడు ఉసేన్ ను సన్మానించారు. ఈ టోర్నమెంట్లో ప్రథమ బహుమతి లక్ష్మణ్, షాజీ, ద్వితీయ బహుమతి రమేష్ ఆసిఫ్, తృతీయ బహుమతి రామారావు సురేష్ పొందారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు 52 డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్, మాజీ కౌన్సిలర్ రమేష్, పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు, బి. రాజేందర్, పి. ముత్తయ్య, బి. భాస్కర్, ఎస్కే వహీద్, కిన్నెర లక్ష్మణ్, ఉప్పల రమేష్, చిన్న లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఇరువురికి గాయాలు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా.. ఇరువురికి తీవ్ర గాయాలైన సంఘటన ఖమ్మం జిల్లా మధిర మండలం దెందుకూరువద్ద బుధ వారం చోటుచేసుకుంది .వివరాల్లోకెళ్తే మధిర నుండి దెందుకూరు వైపు చందు, గోపి, సాయి అనే ముగ్గురు యువకులు మోటార్ సైకిల్ వెళుతున్న క్రమంలో దెందుకూరు బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వాహనం మోటార్ సైకిల్ ను ఢీకొట్టడంతో దెందుకూరుకు చెందిన భాజ సాయి అక్కడక్కడ మృతి చెందగా, చందు, గోపిలు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మధిర రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 31 అక్టోబర్ 2024

# తక్కువ ఖర్చుతో కొత్తరకం వరి వంగడాలను సాగుచేస్తున్న రైతు

**- ఫెర్టిలైజర్స్ ని పూర్తిగా తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయంపై మొగ్గు**

**- ఒకవైపు రాజకీయం మరోవైపు వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రైతు**

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-**



అతను ఓ రాజకీయ నేత అయినా కూడా ఆయనకు ఉన్న వ్యవసాయ క్షేత్రంలో తోటి రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు.. వివరాల్లోకి వెళితే చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామానికి చెందిన మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్.. ఒక వైపు రాజకీయ, మరోవైపు వ్యవసాయం, చేస్తూ రైతులందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు.. ఇటీవల కాలంలో వరి విత్తనాల విషయంలో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిని అధిగమించేందుకు వరికి సంబంధించిన కొత్త వంగడాలను మూడు ఎకరాల్లో వేశారు. ఇప్పుడు ఆ వరి కాస్త ఆరడుగుల ఎత్తు ఎదగడంతో పాటు అధిక కంకులు వేయడంతో చుట్టుపక్కల ఉన్న రైతులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆ పంట పొలాన్ని చూసేందుకు చుట్టుప్రక్కల రైతులే కాకుండా వేరే ప్రాంతాల నుంచి కూడా వచ్చి వరి పంటను ఆసక్తిగా తిలకిస్తున్నారు. ఈ సందర్భంగా రైతు మాలోత్ బోజ్యా నాయక్ మాట్లాడుతూ... ఈ సంవత్సరం కొత్త రకం వీనస్ కంపెనీ భాగ్యరేఖ వరి వంగడాలను సాగు చేయడం ద్వారా పంట అద్భుతంగా వచ్చిందన్నారు. ఇప్పటివరకు ఫెర్టిలైజర్స్ (క్రిమిసంహారక) మందులను పూర్తిస్థాయిలో తగ్గించి పంటను సాగు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు పంట అద్భుతంగా ఉందని దిగుబడి బాగా వస్తుందని ఆశిస్తున్నాను అన్నారు. రాబోయే రోజుల్లో కూడా మండలంలో ఉన్న రైతులతో ఈ వంగడాలను సాగు చేయించి రైతులకు అధిక దిగుబడులతో పాటు క్రిమిసంహారక మందులు తగ్గించే విధంగా కృషి చేస్తానన్నారు. రైతు ఆరోగ్యంగా ఉంటేనేదేశం సుభిక్షంగా ఉంటుందనే లక్ష్యంతో ముందుకు వెళ్తానన్నారు..కార్యక్రమం లో జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, రైతులు పాల్గొన్నారు.

# మోకాళ్ళపై కూర్చొని నిరసనను వ్యక్తం చేసిన జర్నలిస్టులు

**- జర్నలిస్టులపై ఎమ్మార్వో దౌర్జన్యంను ఖండించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



గ్రీన్ ఫీల్డ్ హైవే కొరకు మట్టి తోలకాల వివరాలను అడిగినందుకు జర్నలిస్టులను దుర్భాషలాడుతూ బెదిరిస్తూ వారి అక్రియేషన్ కార్డులు గుంజుకొని కేసులు పెడతాము జైలుకు పంపిస్తాము అని దౌర్జన్యం చేసిన వేంసూరు మండల తహసిల్దార్ తీరునకు నిరసనగా జర్నలిస్టులు తమ మోకాళ్ళపై కూర్చొని వినూత్నగా నిరసనను వ్యక్తం చేసినరు. జర్నలిస్టులుగత నాలుగు రోజులుగా జరుగుచున్న నిరసనలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ సందర్శించి వారికి మద్దతు తెలిపినరు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే వరకు మట్టితోలకాల వివరాలను అడిగే హక్కు జర్నలిస్టులకు ఉంది దానిని తెలియజేసే బాధ్యత తహసిల్దార్ కు ఉంది కానీ తహసిల్దార్ బాధ్యతారహితంగా వివరాలు అడిగిన జర్నలిస్టులను బెదిరించడం అక్రియేషన్ కార్డులు గుంజుకోవటం తన సిబ్బంది ద్వారా బెదిరించడం లాంటి చర్యలు తగినవి కావని హెచ్చరించారు జర్నలిజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు ఇలాంటి వారి అండదండలతో కోట్ల రూపాయలు లూటి జరుగుతుందని అభిప్రాయపడ్డారు ఇకనైనా తన తప్పు తెలుసుకుని జర్నలిస్టులకు వేంసూర్ తహసీల్దార్ క్షమాపణలు చెప్పాలని కోరారు లేదంటే ఈ ఉద్యమం మరింత ఉధృతం చేయవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జర్నలిస్టులు రైతులు పాల్గొన్నారు.

# లెజెండరీ లీడర్... బెల్లం శ్రీనన్న పుట్టినరోజు వేడుకలు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



' బెల్లం. శ్రీనన్న .. మీ నిబద్ధత, నిజాయతీ, ప్రజలకు మేలు చేయాలన్న మీ తపన ఎంతో మెచ్చుకోదగ్గది. బాధలో ఉన్న ప్రతి ఒక్కరి కన్నీరు తుడవడానికి మీరెప్పుడూ ముందుటారు. ఈ మిషన్ ఇలాగే కొనసాగాలి. భిన్నత్వం, సామరస్యం, కరుణ అనేది కాంగ్రెస్ పార్టీ తత్వం. ఇవన్నీ మీ పనుల్లో కనిపిస్తాయి. సడలని పట్టుదలతో నమ్ముకున్న వారి కోసం మీరు పోరాడుతారు . సుదీర్ఘమైన, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపాలని మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు. తిరుమలాయపాలెం ప్రజల పట్ల మీకున్న అంకితభావం మిమ్మల్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుంది. మీరు నిరంతర పురోగతి సాధిస్తూ.. విజయం మీ కేరాఫ్ కావాలని కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు. తెలియచేస్తూ తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా బెల్లం శ్రీనన్న జన్మదిన వేడుకలను నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని హస్తం పార్టీ బలోపేతం కోసం ఆ భగవంతుడు మరింత బలం చేకూర్చాలని నేతలు కోరుకున్నారు. జై కాంగ్రెస్, జై శ్రీనన్న అంటూ నినాదాలు చేశారు. బెల్లం శ్రీనన్న పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఊరూవాడా కేకులు కట్ చేసి తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సామాజిక మాధ్యమాలలో పోస్టులతో హోరెత్తిస్తున్నారు. దీంతో 'హ్యాపీబర్త్? డే ప్యూర్ లీడర్ "హ్యష్ ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. పుట్టినరోజు వేడుకలనుహాజరు అయిన శ్రీనన్న తిరుమలాయపాలెం బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేసి అభిమానులతో జన్మదిన వేడుకలను జరుపుకున్నారు అనంతరం కొక్కిరేణి, ఎర్రగడ్డ గ్రామంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో శ్రీనన్న పాల్గొని ఆయన అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు బెల్లం శ్రీనన్న చిత్రపటంతో ర్యాలీ చేశారు. శ్రీనన్న జన్మదిన సందర్భంగా కొక్కిరేణి గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయంలో పార్టీ నేతలు శ్రీనన్న పేరుతో పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్, మాజీ ఎంపీపీ కోప్పుల అశోక్, చింతలపూడి రాము, గద్దల వెంకటయ్య, బెల్లం శ్రీధర్, గోవింద ఉప్పలయ్య, గుంతేటి వెంకటేశ్వర్లు, గుండమల్ల కార్తీక్, గుండమల్ల మోహన్ రావు,మాజీ సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు, నల్లబెల్లి లింగయ్య, షేక్ నజీర్, గుంతేటి అంజి, గుంతెటి వీరబాబు, ఉడుగు ఉపేందర్, కలకొండ శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్, ఖాదర్ బాబు, గుండేటి వీరబాబు, ఎలకొండ శీను, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం వార్షికోత్సవ,మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొన సండ్ర వెంకట వీరయ్య

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ, మహాపడిపూజ కార్యక్రమంలో సండ్ర వెంకట వీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నరు. ఆలయానికి విచ్చేసిన సండ్ర వెంకట వీరయ్య ని కమిటీ సభ్యులు శాలువతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరితో పాటు మున్సిపాలిటీ చైర్మన్ మహేష్ స్వామి, కొత్తూరు ఉమామహేశ్వరరావు,శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, నరుకుళ్ళ శ్రీనివాసరావు, చాంద్ పాషా, పర్వతలేని వేణు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## పాడే మోసిన తుమ్మల

**సూర్య ప్రతినిధి ఖమ్మం**





రెండు రోజుల క్రితం హైదరాబాదులో గుండెపోటుతో మరణించిన ఖమ్మం కార్పొరేషన్ మూడవ డివిజన్ కార్పొరేటర్ మలీద్ జగన్ భౌతిక దేహానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు బుధవారం నివాళులు అర్పించారు, అనంతరం అంతిమయాత్రలో పాల్గొని స్వయంగా పాడె మోసారు.

## రైలు ఢీకొని తండ్రి, కూతురు మృతి

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**





మధిర రైల్వే స్టేషన్ సమీపంలో రైలు ఢీకొని తండ్రి, కూతురు ఇద్దరు మృతి చెందిన ఘటన బుధవారం స్థానికులను కంటతడి పెట్టించింది. వివరాలు ఇలా ఉన్నాయి. మల్లారంకు చెందిన కొంగర కేశవరావు, ఖమ్మంపాడుకు చెందిన కూతురు నూకారాపు సరితను విజయవాడలో ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని కృష్ణ ఎక్స్ ప్రెస్ రైలు దిగి ప్లాట్ ఫామ్ దాటుతుండగా మధిర రైల్వే స్టేషన్ రెండవ ప్లాట్ ఫారం సమీపంలో చెన్నై నుండి అహ్మదాబాద్ వెళ్లే నవజీవన్ ఎక్స్ ప్రెస్ ఢీకొనటంతో ఇద్దరు అక్కడకక్కడే మృతి చెందారు.

## బండ్ల వెంకటేశ్వర్లకు నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**వైరాసూర్యమేజర్ న్యూస్:ఃు**

వైరా మండలం సిరిపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బండ్ల వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు బండ్ల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. నివాళి అర్పించిన వారిలో టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, మచ్చ బుజ్జి ,బోళ్ల గంగారావు ,కట్ల సంతోష్ ,పమ్మి అశోక్ ,మట్టూరి కృష్ణారావు ,శీలం చంద్రశేఖర్ రెడ్డి, సురేందర్ రెడ్డి ,పణీ శ్యామ్ పలువురు సిరిపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీలకు మానవ హక్కులు - చట్టాల పై అవగాహన



**వైరా :-(సూర్య బ్యూరో):** మండల పరిధిలోని ఖానా పురం గ్రామంలో బహు జన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆదూరి మణి అధ్యక్షతన బుధవారం అంగన్వాడి టీచర్లకు మానవ హక్కులు- మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా పనులు మేము చేసుకుంటూ కొంత సమయాన్ని మానవ హక్కులను ప్రచారం చేయడానికి స్వచ్ఛందంగా కేటాయించి పనిచేస్తున్నామని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన మహిళా హక్కులను దుర్వినియోగం చేయకుండా, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సు లో హ్యూమన్ రైట్స్ సొసైటీ, బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ మహిళలకు సమాజంలో అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని తెలుసుకొని మరికొంత మందికి తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా హక్కులు, వినియోగదారుల హక్కు చట్టం పోక్సో చట్టం, పోలీస్ చట్టం బాల్య వివాహాలు మొదలగు చట్టాలపై అవగాహన కల్పించి, నూతన చట్టాలపై పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడి టీచర్లు హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఎస్ కె. బిజాన్ బి, ఖానాపురం, గన్నవరం, గొల్లపుడి, పాలడుగు, గోల్లెనపాడు, రెబ్బవరం అష్టగుర్తి, కొండకొడిమ గ్రామాల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఆనందోత్సవాలతో దీపావళి సంబురాలు

## -ఒకరోజు ముందు గానే పండుగ శోభని సంతరించుకున్న స్మార్ట్ కిడ్జ్ పాఠశాల













**ఖమ్మం, (సూర్య బ్యూరో):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధ వారం ముందస్తు దీపావళి సంబరాలు ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాలలో చిన్నారులు వెలుగులు పండుగను సంబురంగా జరిపారు. తొలుత లక్ష్మీదేవికి విశేష రీతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిఠాయిలను తిని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులు పర్యావరణ రహిత బాణసంచా వెలుగులు నింపారు. నూనె ప్రమిదలను వెలిగించి పాఠశాల ఆవరణమంతా ప్రమిదల వెలుగులతో నింపారు. బాణసంచా కాలుస్తూ చిన్నారులు ఉత్సాహంగా సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ వెలుగుల పండుగ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో ఆనందం నింపాలని కోరారు. చీకటిపై వెలుగు విజయం సాధించిన శుభ సూచకంగా అనాదికాలంగా మంచి విజయానికి జ్ఞాపకంగా ఈ పర్వదినాన్ని జరుపుకుంటున్నామని తెలియజేశారు. విద్యార్థులు తమ గృహాలలో బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రుల పర్యవేక్షణలోనే బానసంచా మతాబులు కాల్చాలని పేర్కొన్నారు. వాతావరణం లో సంభవిస్తున్న మార్పులతో హానికర పురుగులను సంహరించడానికి దీపావళి లో మనం కాల్చే బానసంచా దోహదపడుతుందని వివరించారు. చెడుపై మంచి గెలుస్తుందని , ఐక్యతకు, ఆత్మీయ అనురాగాలకు దివ్వెల పండుగ ప్రతీకగా నిలుస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కువినతిపత్రం అందించిన ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** గత కేసిఆర్ ప్రభుత్వంలో సొంత ఇంటి స్థలములో గల నిరుపేద కుటుంబాలకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మూడు లక్షల రూపాయలకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను ఆనాటి ప్రభుత్వము అందించడం జరిగిందని,ప్రస్తుతము నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వము వాటికి సంబంధించిన జీవోను రద్దు చేశారనీసత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు కొన్ని గృహాలు నిర్మాణదశలో ఉన్నాయని,ఈ నిర్మాణ దశలో ఉన్న గృహాల నిరుపేద లబ్ధిదారులకు రాబోయే ఇందిరమ్మ గృహాలలో వీరికి కూడ అవకాశం కల్పించి వారిని ఆదుకోవాలనీ రఘునాథపాలెం గ్రామం నందు ఇంతక మునుపే గృహ నిర్మాణాల నిమిత్తం మంజూరు చేయబడిన పట్టాల లబ్దిదారుల భూముల నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు చేయబడినందున, ప్రత్యామ్నాయ భూమి చూయించి నిర్వాసితులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ నీ కోరుతూ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం సత్తుపల్లి బిఆర్ఎస్ శ్రేణులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, రెడ్డెం వీర మోహన్ రెడ్డి,పాలెపు రామారావు, కనగాల వెంకట్రావు,వేంసూర్ మండలం మాజీ ఎంపీపీ పోగుట్ల వెంకటేశ్వరరావు, పెనుబల్లి మాజీ ఎంపీపీ అలేఖ్య, తల్లాడ మండల మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జడ్పిటిసి సభ్యులు కూసంపూడి రామారావు, కట్ట అజయ్ కుమార్ , నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు, దుగ్గిరాల వెంకట్ లాల్ ,శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, బద్దం కోటిరెడ్డి, వజ్రాల రామిరెడ్డి, శీలంశెట్టి వీరభద్రం, లబ్ధిదారులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల మీద విద్యుత్ చార్జీల భారం మోపింది

## -ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేక బిఆర్ఎస్ పై తప్పుడు ఆరోపణలు
## -కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదు
## -విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ తాత మధు మాజీ ఎమ్మెల్యే సండ్ర

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపిందని ఎమ్మెల్సీ తాత మధు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరోపించారు. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే శ్రీ సండ్ర వెంకట వీరయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల మీద విద్యుత్ చార్జీల భారం మోపేందుకు ప్రయత్నించిందని నాయకులు తెలిపారన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రజల పక్షాన పోరాడి, 18,500 కోట్ల రూపాయల భారం ప్రజల మీద పడకుండా అడ్డగోలుగా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా అడ్డుకున్నారని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే వరకు వెంటాడుతూనే ఉంటామని ఎమ్మెల్సీ , మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేక ప్రజలను పక్కదారి పట్టించడానికి ఒక్కొక్కరు ఒక్కొక్క రోజు ప్రెస్ మీట్ లు పెట్టీ తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలం వెళ్ళబుచ్చుతున్నారని విమర్శించారు. పేదలకు కెసిఆర్ ఇచ్చిన 2000 పెన్షన్ ను రు.4,000 ఇస్తామని తులం బంగారం ఇస్తామన్నారని అవి అమలు కాలేదన్నారు. రుణమాఫీ సగం మందికి కూడా కాలేదన్నారు. ప్రజలలో అసంతృప్తి వుందని ఎంఎల్ఏ లు గ్రామాలలో తిరిగే పరిస్థితి లేదన్నారు. ప్రజలు గోసపడుతున్నారని ,మాయమాటలు చెప్పి అధికారం సాగించారన్నారు. ఖమ్మం జిల్లాలో కూడా ఒకమంత్రి చేయమంటారు. మరో మంత్రి వద్దు అంటారని మూడో ఆయన నేనే రెండో స్థానం వాళ్ళ పని చేయొద్దు నామాటే వినాలి అంటాడనీ విమర్శించారు. ఒకరోజు కాళేశ్వరం ,మరో రోజు ఫోన్ ట్యాపింగ్ ఇపుడు డ్రగ్స్ అని మమ్ములను టార్గెట్ చేస్తున్నారని ,దమ్ముంటే అరెస్టు చేయండి అని సవాల్ విసిరారు. ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలనికరెంట్ కష్టాలు మళ్ళీ మొదలు అయ్యాయన్నారు. ప్రతీ కుటుంబానికి ఫ్రీ కరెంట్ అన్నారు ఇచ్చింది తక్కువ . కోతలు ఎక్కువ అని అనేక కొర్రీలు పెట్టి,గతంలో చిన్న పెద్ద పరిశ్రమలకు వేరే వేరే టరీఫ్ వుందన్నారు. కానీ కాంగ్రెస్ వీటి రెండిటికీ ఒకే టారీఫ్ చేసింది. దాన్ని బి.ఆర్.ఎస్ పార్టీ వ్యతిరేకించిందన్నారు. కాంగ్రెస్ ప్రతిపాదించిన 18,500 కోట్ల అదనపు భారంను ఎలక్ట్రిసిటీ బోర్డు తిరస్కరించింది. అది బి.ఆర్.ఎస్ సాధించిన విజయం అని అన్నారు. ఒక ముఖ్యమంత్రి గా ప్రజలకు మేలు చేయాలి కానీ, కెసిఆర్ చరిత్ర చేరిపేస్తా,కేటీఆర్ ,హరీష్ రావు అరెస్టు చేస్తా అని. సొల్లు మాటలు మాట్లాడవద్దు అని హితవు పలికారు. కెసిఆర్ గురించి ప్రజలకు అంతా తెలుసు. తెలంగాణ చరిత్రలో ఒక స్థిరమైన స్థానం ఆయనదనీ,కెసిఆర్ చరిత్ర చేరిపేస్తే చెరిగేది కాదు అని అన్నారు. ముఖ్యమంత్రి అంటే ప్రజలందరికీ మీరు ముఖ్యమంత్రి మీ గౌరవాన్ని కాపాడుకోవాలనీఅమెరికాలో ఐటీ సమ్మిట్ జరుగుతుంది. మన ఐటీ మినిస్టర్ ఎక్కడ పడుకున్నాడనీ విమర్శించారు. అయినా మీకు మొఖం లేదు అని, మిమ్ములను ప్రజలు , వ్యాపారస్తులు నమ్మే పరిస్థితి లేదు అని అన్నారు. ఇంట్లో దావత్ చేసుకుంటే రేవు పార్టీ ఆని చిల్లర వేషాలు వేస్తున్నారనీ,రాబోయే రోజుల్లో ప్రజలు గుణపాఠం చెబుతాం న్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు. పేరుకోసం ప్రారంభిస్తున్నారని,బస్తాలు కానీ ,మిల్లులు కానీ ఇప్పడి వరకు సమన్వయం చేసుకోలేదన్నారు. గతంలో ధాన్యం రావడానికి ముందే పక్కా ప్రణాళిక ప్రకారం కెసిఆర్ మిలర్లను, బస్తాలు అందుబాటులోకి తెచ్చారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం కోసం కొనుగోలు కేంద్రం లు ప్రారంభించారనీ,సన్న బియ్యం కొనుగోలు విషయంలో అనేక నిభందనలు పెడుతూ రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారుగతంలో కెసిఆర్ ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన ఇల్లు పునాది లెవల్ కు లేచాయనీ రాజకీయాలకు అతీతంగా ఆ నిరుపేదలకు కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కోరారు. ఆల్రెడీ ఇంటి పనులు ప్రారంభించిన నిరుపేదలను ఇబ్బందికి గురి చేయకుండా వారికి ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు





## ఎలక్ట్రీషన్స్ ట్రాన్స్ఫర్ ప్రక్రియలో కౌన్సిలింగ్ నిర్వహించాలి :: సిఐటియు



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–
జే వి ఆర్ ఓ సి సర్ఫేస్ డిపార్ట్మెంట్లో పీవీకే అండర్ గ్రౌండ్ మైండ్ నుండి ఎలక్ట్రిషన్స్ ను భర్తీ చేసే ప్రక్రియలో కౌన్సిలింగ్ నిర్వహించాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు గారికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు విజయగిరి శ్రీనివాస్ , వై. వెంకటేశ్వరరావు వినతి పత్రం సమర్పించారు. డిప్యూటేషన్ పేరుతో జూనియర్ ఎలక్ట్రిషన్కు అవకాశం కల్పించడంతో సీనియర్ ఎలక్ట్రిషన్స్ ఆందోళన చెందుతున్నారని ఈ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని పేర్కొన్నారు. ఖాళీలను భర్తీ చేసే విధానంలో పర్మినెంట్ గా కానీ లేక డిప్యూటేషన్ కానీ ఖాళీలను ప్రకటించి ఆసక్తి గలవారికి నుండి దరఖాస్తులను కోరాలని, సీనియార్టీ లిస్టును వెల్లడించి కౌన్సిలింగ్ నిర్వహిస్తే పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. ఇందుకు జీఎం గారు సానుకూలంగా స్పందించారని అన్నారు.

## నవంబర్ 6వ తేదీ నుంచి ఇంటింటి సర్వే..

### సర్వే సిబ్బందికి శిక్షణ ఇస్తున్న తహశీల్దార్ – ఎంపీడీవో..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–
నవంబర్ 6వ తేదీ నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమవుతుందని తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి తో కలిసి ఆయన అధికారులకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సర్వే విధి విధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు వరంగల్లో ఖుర్షీదుకు పరామర్శ



సూర్య (మేజర్ న్యూస్)
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వరంగల్ ఇటీవల మృతి చెందిన వహీదా బేగం కుమారులు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎంపీ రవిచంద్ర సని హితులు హెూటల్ ఖుర్షీద్ మాతృ మూర్తి వహీదా బేగం ఈనెల 23వతేదీ న మృతి చెందారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు బుధవారం రాత్రి వరంగల్ ఎల్బీనగర్ లోని నివాసానికి వెళ్లి ఆమె కుమారులు ఖుర్షీద్,జావీద్,నవీద్ ,ముఫీద్, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పరామర్శిం చారు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఎంపీ రవిచంద్ర వెంట ఆయన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, వేం రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## అమరవీరుల వర్ధంతి సభలను జయప్రదం చేయండి న్యూడెమోక్రసీ

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–
నవంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు గ్రామ గ్రామాన అమరవీరుల వర్ధంతి సభలను నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే ఉమర్ పిలుపునిచ్చారు. మంగళవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో సబ్ డివిజన్ కార్యదర్శి వరికూటి వెంకట్రావు అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమర్ మాట్లాడుతూ... సిపిఎం ఎంఎల్ పార్టీ ఏర్పడిన అనంతరం చంద్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, వల్ల వెంకయ్య, కోట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, రవన్న, ముసిమి, అమరవీరులు పూనం లింగన్న, చలమన్న ఇంకా ఎందరో విప్లవకారులు భూమికోసం, భుక్తి కోసం, ప్రజల పక్షాన పోరాడి వారి నిండు ప్రాణాలను బలి దానాలు చేశారు. వారి ఆశయ సాధన కోసం జూలూరుపాడు, చంద్రుగొండ , అన్నపురెడ్డిపల్లి, సత్తుపల్లి ఏరియా దమ్మపేట, ములకలపల్లి, అశ్వరావుపేట, తదితర ప్రాంతాల్లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పోరాడి అమరులైన వారికి విప్లవ



జోహార్లు అందిస్తూ గ్రామ గ్రామాన అమరవీరుల సభలను జరపాలని జాతీయ పార్టీ, రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ, పిలుపు మేరకు న్యూడెమోక్రసీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో సభల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సవళ్ళ ఆదినారాయణ, మారుతి రాఘవులు, బత్తుల నాగరాజు, ముదిగొండ మల్లయ్య, కారం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతను చాటే ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధనను విజయవంతం చేయాల్సిందిగా JAC మహిళా విభాగం నేతలు పిలుపునిచ్చారు






ఖమ్మం అక్టోబర్ 30 సూర్య (మేజర్ న్యూస్)
బుధవారం:ు JAC భవన్ లో ఏర్పాటుచేసిన విలెఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కుల వన భోజనాలకు విరుద్ధంగా జరుగుతున్నా సకల ఉద్యోగుల సమ్మేళనం, వన సమారాధన కార్యక్రమం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. నిరంతరం వత్తిడికి లోనియ్యే మహిళలకు వనశమారాధన వంటి కార్యక్రమాలు అటవిడుపుగా ఉంటాయని మహిళా సంఘాల నేతలు అన్నారు. ముఖ్యంగా ఇప్పటి వరకు ఎన్నడూ జరగని రీతిగా ఖమ్మం లో జరుగుతున్న వనసమారాధన కార్యక్రమం పట్ల మహిళలు ఎంతో సంతోషమన్నారు. మహిళలకోసం రూపొందించిన క్రీడా పోటీల్లో మహిళలు అన్ని విభాగాల్లో పోటీచేయాలని కోరారు. ఈ కార్యక్రవ వానికి శ్రీకారం చుట్టిన JAC నేతలు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు ఆయా కార్యావర్గాలకు కృత్ఙతలు తెలిపారు. ప్రతీ మహిళా ఉద్యోగి విధిగా పాల్గొని ప్రతిష్టాత్మకంగా జరిగే కార్యక్రమం విధిగా పాల్గొనాలని కోరారు. విలేఖరుల లిసమావేశంలో జి ఉష శ్రీ, పి సుధారాణి, ఎస్ లలిత కుమారి, జి లలితమ్మ, కె పద్మజ, సి హెచ్ రోజా, స్వరూప, నాగమణి, షమ్మీ, శ్వేత, జి రమ, కె సుధా, ఎన్ విజయ, ఎస్ భవాని, పద్మ, పి చంద్రకళ, జి లావణ్య, టి భవాని, కేశవ లక్ష్మి, శ్రావణి, తదితరులు పాల్గొన్నారులి ...

## విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి..

### – ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి





తల్లాడ: సూర్య (మేజర్ న్యూస్)
విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సూచించారు. తల్లాడ లోని బాల భారతి విద్యాలయాన్ని బుధ వారం సందర్శి ంచారు. పాఠశాలలో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలతో కలిసి ఎంపీ దీపావళి వేడుక జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రియదర్శిని జాబ్ మేళాకు విశేష స్పందన





కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )–
కొత్తగూడెం ప్రియదర్శిని కళాశాలలో 'జెన్ ప్యాక్ట్' సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు మంచి స్పందన లభించింది. 2021-22 2022-23, 2023-24 విద్యా సంవత్సరాల్లో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో బీకాం, బీఎస్సీ, బీసీఏతో పాటు బీటెక్ పూర్తిచేసిన విద్యార్థులు సుమారు 448 మంది రిజిస్టర్ అయ్యారు. ఈ మేరకు జెన్పాక్ట్ కంపెనీ అధికారులు మూడు రౌండ్ల లో పరీక్షలు నిర్వహించి ఇంటర్వ్యూలో 32 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు.

వారికి అనంతరం నియామక పత్రాలు అందజేసినట్లు ప్రియదర్శిని కళాశా లల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. సంస్థ ప్రతినిధులు, ఎంపికైన వారికి డైరెక్టర్ చలపతిరావు, ప్రిన్సిపల్ నయీంపాషా శుభా కాంక్షలు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ రాయల వివేక్, ప్లేస్మెంట్ ఆఫీసర్ వెంకట ఫణి , పీడీ కాశిమల్ల రమేష్, ధీకొండ దుష్యంత్ కుమార్ అధ్యాపకులు పాల్గొన్నారు.